


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం
3-2-2024
పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


### జగనన్న కాలనీలో

# దర్జాగా కబ్జా

- ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న అధికార పార్టీ నేత
- సహకరిస్తున్న రెవిన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమిని జిరాయతీగా చిత్రీకరణ



**విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:** గుర్ల మండలం గూడెం రెవెన్యూ పరిధిలో భూకబ్జాలు మితిమీరుతున్నాయి. సుమారు 3.50 ఎకరాల విస్తీర్ణం గల రామదుల చెరువుని కబ్జా చేశారు. అక్కడితో ఆగకుండా ప్రసుతం జగనన్న కాలనీలో పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమిస్తున్నారు. ఈ రెండింటిని ఒకే వ్యక్తి ఆక్రమించడం గమనార్హం. దీనికి రెవెన్యూ సిబ్బంది ఆమ్యామ్యాలు పుచుకుని సహాయ సహకారాలు అందిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే... గూడెం రెవిన్యూ లో సర్వే నెంబర్ 347/6లో సుమారు ఎకరా ప్రభుత్వ భూమి ఉంది. దీన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరరత్నాలు -పేదలందరికీ ఇళ్ల పథకానికి కేటాయించారు. అందులో 20 మంది లబ్ధిదార్లకు ఇళ్లపట్టాలు అందించారు.



సదరు జాగాల్లో లబ్ధిదార్లు చక్కగా ఇళ్లను నిర్మించుకున్నారు. మిగిలిన స్థలంలో రైతు భరోసా కేంద్రంతో పాటు,పీ. ఎ. సీ. ఎస్ - గూడెం కి అవసరమయ్యే భవనాలను నిర్మించారు. అయితే మరో 10 మందికి సరిపడా భూమి ఉన్నప్పటికీ, అర్హులైన పేదలకు కేటాయించలేదు. గ్రామానికి చెందిన కొంతమంది తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని స్పందనలో దరఖాస్తులు చేసుకుంటే వారికి స్థలంలేదని చెప్పి దరఖాస్తులను తిరస్కరించారు. అయితే అదే స్థలాన్ని గ్రామానికి చెందిన అధికార పార్టీ నేతకు అప్పనంగా కట్టబెట్టేందుకు సన్నాహాలు చేశారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తిని సదరు స్థలంలో నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రభుత్వ మిగతా 2లో

# ఖుర్దా రోడ్-విజయనగరం మధ్య మూడో రైల్వే లైన్

-రూ. 4962 కోట్ల వ్యయం

-రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి




**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్ :** ఒడిషాలోని ఖుర్దా రోడ్ నుంచి విజయనగరం మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. ఖుర్దా రోడ్ నుంచి విజయనగరం వరకు 363 కిలో మీటర్ల దూరం మూడవ రైల్వే లైన్ నిర్మాణంతోపాటు భద్రక్- విజయనగరం సెక్షన్‌లో నెర్గుడి - బరంగ్ మధ్య 22 కిలో మీటర్ల మేర మూడో రైల్వే లైన్‌ను రూ. 4962 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రతిపాదనలకు గత మిగతా 2లో

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో కలెక్టర్ మల్లిఖార్జున



**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్ :**సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు విశాఖలో తీసుకున్న చర్యలపై కలెక్టర్ మల్లిఖార్జున వివరించారు. శుక్రవారం విశాఖపట్టణం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి భాగస్వామ్యమై జిల్లాలో తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, భీమిలి రెవిన్యూ డివిజనల్ అధికారి భాస్కర్ రెడ్డి, ఈఆర్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదాయే మా లక్ష్యం

ఢిల్లీలో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల దీక్షకు

విశాఖ కాంగ్రెస్ నేత సురేష్ సంఘీభావం



**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్ : :** ప్రత్యేక హెూదా సాధనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిస్తే ఆ ఫైల్‌పైనే తొలి సంతకం ఉంటుందని విశాఖ కాంగ్రెస్ నేత లారి తలారి సురేష్ తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శుక్రవారం ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రత్యేక హెూదా కోసం పోరాడనున్న నేపథ్యంలో విశాఖ నుంచి భారీ సంఖ్యలో నేతలు ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. షర్మిల దీక్షకు సంఘీభావం తెలియజేసేందుకు తామంతా జనపథ్-6కు వెళ్లనున్నామని, ప్రత్యేక హెూదాతోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని, అందుకోసం ఎందాకైనా పోరాడతామని సురేష్ తెలిపారు. ఇప్పటికే టీడీపీ, వైసీపీ బీజేపీతో కుమ్మక్కయి ఏపీలో రాకీయాలు చేస్తున్నారని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసి జనంతో ఆటలాడుకుంటున్నారని ఓ ప్రకటనలో ఆయన ఆరోపించారు.

# మానసిక ఆస్పత్రిలో 'టెలీ మానస్'

రోగుల కోసం త్వరలో 24ఐ7 సేవలు

ఈ నెలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

త్వరలో కొత్త విభాగాల రాక

ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామిరెడ్డి




విశాఖపట్నం, ఫిబ్రవరి 2: ఎక్కడో ఏ మూలో ఓ వ్యక్తి వయస్సు పెద్దదయినా అల్లరి చేస్తుంటాడు. ఇంకొందరు ఏవేవో మాట్లాడుతుంటారు. వారి చేష్టలు చూస్తుంటే మనకు అనుమానాలు రాక తప్పదు. అందుకే విశాఖలోని మానసిక వైద్యాలయంలో 'టెలీ మానస్' విభాగం పని చేస్తోంది. ప్రస్తుతం 8గంటలే పని చేస్తున్న ఈ విభాగం త్వరలో 24ఐ7సేవలందిస్తుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామిరెడ్డి స్పష్టం చేశారు. మానసికంగా ఆందోళన చెందుతున్న వ్యక్తులకు టెలీ మానస్ ద్వారా కౌన్సెలింగ్ చేస్తారు. ఆయా వ్యక్తులకు అందజేయాల్సి చికిత్స గూర్చి సమీప ఆస్పత్రులకు రిఫర్ చేస్తారు. ముఖ్యంగా మానసిక ఆందోళన లేకుండా సరైన సలహా ఇస్తారు. ఆస్పత్రిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్ని రామిరెడ్డి 'లీడర్'కు వివరించారు.



**సెంటర్ అట్రాక్షన్..సెంటర్ ఫర్ ఎక్సలెన్స్**

ఏపీలోనే అతి పెద్దదైన విశాఖ మానసిక ఆస్పత్రిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విభాగం ఈ నెలలో ప్రారంభం కాబోతోంది. ఆస్పత్రిలో విద్య నేర్చుకుంటున్న వారి కోసమే కాకుండా ఈ సెంటర్ పలు వర్గాలకూ పలు సేవలందించనుంది. 59ఎకరాల సువిశాల స్థలంలో ఏర్పాటైన ఈ ఆస్పత్రిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సేవలు ప్రారంభమైతే 60మందికి హాస్టల్ సౌకర్యం, డిజిటర్ లైబ్రరీ, 3గ్యాలరీలు అందుబాట్లోకి రావడంతో పాటు పిల్లలు, వృద్ధులు (జెరియాట్రిక్), అడిక్షన్ సైకియాకు సంబంధించిన కోర్సులపై ఇక్కడ శిక్షణ కూడా అందజేస్తారని రామిరెడ్డి తెలిపారు. 500మంది ఒకేచోట కూర్చునేలా ఈ సెంటర్‌ను డిజైన్ చేయించారు. ఇప్పటికే 175మంది సిబ్బంది సేవలందిస్తున్న ఈ ఆస్పత్రికి త్వరలో మరికొంతమంది సిబ్బంది రానున్నారు. ఏళ్ల నుంచీ ఖాళీగా ఉన్న పలు పోస్టుల్ని మిగతా 2లో

## జిల్లాలో రెండు ఇండస్ట్రియల్ క్లస్టర్లు

యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టండి

డిఐఇపిసి సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 02, మేజర్‌న్యూస్:** ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా వివిధ పారిశ్రామిక యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ది డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ %ఒ% ఎక్స్‌పోర్ట్ ప్రామోషన్ కమిటీ) సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో శుక్రవారం జరిగింది. జిల్లాలో కొత్త పరిశ్రమలు, పారిశ్రామిక వాడల స్థాపన విస్తరణకు ఉన్న అవకాశాలను, భూముల కేటాయింపు, రాయితీల విడుదల తదితర అంశాలపై ఈ సమావేశంలో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో రెండు ఇండస్ట్రియల్ క్లష్టర్ల ఏర్పాటుకు మిగతా 2లో

## టీడీపీతో సుస్థిర ప్రగతి: బోనెల విజయ్

పార్వతీపురం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :- తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిర ప్రగతి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతాయనిపార్వతీపురం నియోజవర్గం తెదేపా ఇంచార్జ్ బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం పార్వతీపురం మండలంలో బాలగుడబ గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం నియోజవర్గం ఇన్చార్జి బోనెలు విజయ్ చంద్ర తోపాటు తెలుగుదేశం నాయకులతో కలిసి నిర్వహించారు. అనంతరం బాలగౌడవ గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ ఎంపీటీసీ వంగపండు నీలకంఠం తోపాటు వైసీపీ నాయకులు ఇన్చార్జి బోనెల విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి వారికి కండవ కప్పి మిగతా 2లో



### పోలింగ్ కేంద్రాల్లో కనీసం

## సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి 2,మేజర్‌న్యూస్ :పోలింగ్ కేంద్రాలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రంప చోడవరం, అరకు, పాడేరు ఎన్నికల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాహాశీల్దారులు, బూత్ స్థాయి అధికారులతో ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి సమస్యలుంటే పరిష్కరించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని చెప్పారు. జిల్లాలోని ముగ్గురు ఎన్నికల అధికారులకు ఒక్కొక్కరికి రూ.2.50లక్షల నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. ఆ నిధులుతో పనులు చేయించాలని స్పష్టం చేసారు ఈ నెల 10 వ తేదీ నాటికి ర్యాంపుల నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రానున్న 15 రోజుల్లో కొత్త మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై అధికారులకు వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఎ ఎస్పిలతో చర్చించాలనిస్పష్టం చేసారు.ఎన్నికల కమిషన్ ఆదేశాలు పక్కాగామిగతా 2లో

### చేసేది వస్త్ర వ్యాపారం

# క్రికెట్ అసోసియేషన్ వస్త్రాపహరణం

**విజయ సాయి దొంగల ముఠా కబ్జాలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్-2023లో రూ.100 కోట్ల ఏ సి ఏ నిధుల మాయం- క్రికెట్ తో సంబంధం లేకుండా అక్రమంగా ఏ సీ ఏ కబ్జా-గోపీనాథరెడ్డి అండ్ కో బృందంపై సీబీఐ,ఈడీలతో విచారణ జరిపించాలి**

**-జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్**

విశాఖపట్నం,ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్ :వందల కోట్ల ఆస్తులు ఉన్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పై విజయ్ సాయి దొంగల ముఠా చేతుల్లో నిలువు దోపిడికి గురౌతుందని జీవీఎంసీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఆ ముఠా కారణంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిబంధనలకు విరుద్ధంగా దారుణంగా కబ్జాకు గురైందన్నారు. వందల కోట్ల నిధులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు రాత్రికి రాత్రి హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా మాయమైపోయాయని వెల్లడించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా విజయసాయిరెడ్డి విశాఖలో అడుగుపెట్టగానే కామధేనువు లాంటి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పై ఆయన కన్ను పడి, ఆ తర్వాత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్కెచ్ తో పాత వారందరినీ గేంటేసి విజయ్ సాయి రెడ్డి అల్లుడు అయిన శరత్ చంద్రారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా కార్యదర్శి గా అవతారమెత్తారని ఆరోపించారు. ఆ వెంటనే విజయ్ సాయి రెడ్డి బినామీగా పేరుగాంచిన ఎస్సార్ షాపింగ్ మాల్ అధినేత ఎస్ గోపీనాథ్ రెడ్డి క్రికెట్ ఆటతో సంబంధం లేకుండా దానికి కోశాధికారిగా మారిపోయి ఇప్పుడు కార్యదర్శిగా మారిపోయారని వెల్లడించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ లో రూ. 100 కోట్లకు పైగా నిధులు ఉండడం, ప్రతి ఏట బీసీసీఐ నుంచి కోట్ల రూపాయల నిధులు రావడం ఈ కబ్జాదారుల పాలిట వరంగా మారిందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వైయస్సార్ కాంగ్రెస్ క్రికెట్ అసోసియేషన్ గా మార్చేశారని,



దేశంలోని మిగతా క్రికెట్ అసోసియేషన్లు చేసే పనులన్నీ మానేసి పార్టీ కార్యక్రమాలు, సీఎం ప్రాపకం, స్వలాభం వంటి సొంత అజెండాను అమలు చేయడం ప్రారంభించారన్నారు. 2022లో కొత్త కార్యవర్గంగా తిరిగి ఎన్నికయ్యే నెపంతో ఢిల్లీ లిక్కర్ స్కాం లో తీహార్ జైలు లో వున్న శరత్ చంద్రారెడ్డి అధ్యక్షుడు అయిపోయాడన్నారు. ఢిల్లీ నుంచి నామినేషన్ పత్రాలు మిగతా 2లో

### ఎన్నికల సన్నద్ధత

## సమీక్షా సమావేశం

- ఓటర్ల చేర్పులు మార్పులకు ఈఆర్‌ఓలు బాధ్యత వహించాలి.
-ఎన్నికల కమిషన్ సూచనలు తప్పనిసరిగా పాటించాలి.
- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి2, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రోరల్ నమోదు, తొలగింపులు పై ఎలాంటి తప్పిదం జరగకుండా ఈఆర్వోలు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్ ఆదేశించారు. సాధారణ ఎన్నికల-2024 సన్నద్ధతపై జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ లతో కలిసి ఎలక్ట్రోరల్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల విధులపై ఎలాంటి నిర్లక్ష్యంమిగతా 2లో

# జగనన్న కాలనీలో దర్జాగా కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

స్థలం ఆక్రమిస్తున్నారు చర్యలు చేపట్టండి అని స్థానికులు వీ ఆర్ ఓ కి తెలియజేయగా సంబంధిత వీ ఆర్ ఓ సాక్షాత్తూ ప్రభుత్వ స్థలాన్ని జిరాయతీ భూమిగా చిత్రీకరించి తప్పుడు ప్రచారం చేయడం పై స్థానికులు మండిపడుతున్నారు. స్థానిక వీ ఆర్ ఓ సూచనలతో ఆ వ్యక్తి సరివేగంగా నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ కబ్జాకి అంతటికి స్థానిక వీ. ఆర్. ఓ కీలకంగా వ్యవహారిస్తున్నట్టు సర్వత్రా చర్చనీ యంసమైంది. అర్హులైన లబ్ధిదార్లు తమకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని కలెక్టరు గ్రీవెన్సులో దరఖాస్తులు చేసుకుని నెలల కొద్దీ తహసీల్దారు, వీ. ఆర్. ఓ ల చుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికీ ఆ స్థలంలో డిజిటల్ లైబ్రరీ కట్టాలని, గోడౌను నిర్మించాలని సాకులు చెప్పుకుంటూ చివరికి అధికార పార్టీ నాయకునికి అప్పనంగా కట్టబెడుతున్నారని దరఖాస్తుదార్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ లో ఉన్న మిగులు భూమిని సర్దు బాటులకు, కబ్జాదా రలుకు కట్టబెట్టటం ఏమిటని అధికార పార్టీకి చెందిన కొం దరు నాయకులే ప్రభుత్వ ఆశయానికి గండి పడుతోందని మరి కొంతమంది ఉన్నతధికారులు దృష్టి సారించి అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు

# ఖుర్దా రోడ్-విజయనగరం మధ్య మూడో రైల్వే లైన్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది ఆగస్టులోనే ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు.

ప్రధానమంత్రి గతి శక్తి పథకం కింద పైన పేర్కొన్న రెండు సెక్షన్లలో మూడవ రైల్వే నిర్మాణ ప్రాజెక్ట్ ఎప్పటిలోగా పూర్తవుతుందో ఇప్పుడే చెప్పలేమని మంత్రి వివరించారు. రైల్వే ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తి చేయడం అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన పూర్తి చేయాలి. రైల్వే లైన్ నిర్మాణానికి ఆటంకంగా నిలిచే అడవుల తొలగింపుకు అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలి.

వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి అవసరమయ్యే అనుమతులు లభించాలి. రైల్వే లైన్ నిర్మాణం తలపెట్టే భూమి స్వరూప స్వభావాలపై అధ్యయనం జరగాలి. ప్రాజెక్ట్ సైట్‌లో శాంత్రి భద్రతలను పటిష్టం చేయాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏడాది కాలంలో ఎన్ని నెలలపాటు ప్రాజెక్ట్ పనులు నిర్విరామంగా కొనసాగుతాయో వంటి పలు అంశాల ఆధారంగా మాత్రమే ప్రాజెక్ట్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుందో ఒక అంచనాకు రాగలమని రైల్వే మంత్రి తన జవాబులో వివరించారు.

# మానసిక ఆస్పత్రిలో 'టెలీ మానస్'

(మొదటి పేజీ తరువాయి)

రామిరెడ్డి ఆధ్వర్యంలో భర్తీ చేయనున్నారు. పలు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో పని చేసి రిటైరైన వారికి కూడా ఇక్కడ ఓపీ సేవలు అందుతున్నాయి. రోగులతో పాటు వారి సహాయకులు, ఆస్పత్రి సిబ్బంది కోసం రిక్రియేషన్ హాల్ ఏర్పాటు చేసి అందులో ఓ థియేటర్ కూడా సేవలందిస్తోంది. క్రీడల కోసం కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. రిహాబిలిటీ, కమ్యూనిటీ, సైకియాట్రీ విభాగాలు కూడా సేవలందించనున్నాయి. రోగులతో పాటు వారి సహాయకులు ఇక్కడకు వచ్చినప్పుడు ఖాళీ సమయాల్లో టైలరింగ్, కంప్యూటర్, కవర్ల తయారీ వంటి వాటిల్లో శిక్షణ అందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయనున్నారు.

250మంది సేవలు: సూపరింటిండెంట్

ఈ ఆస్పత్రిలో 250మంది వరకు (అన్ని విభాగాలు కలిపి) పని చేసే అవకాశం కల్పిస్తున్నాం. కేంద్రం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40శాతం కేటాయించిన నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఆవరణంతా పచ్చగా కనిపించేందుకు గ్రీనరీని పెంచుతున్నాం. రోగుల్ని ఇక్కడ సొంత కుటుంబ సభ్యుల్లానే చూసుకుంటున్నాం. నిత్యం 350నుంచి 400మంది వరకు రోగులొస్తుంటారు. మరో 800మంది వరకు మందుల కోసం వస్తుంటారు. కొత్తగా రోజుకు 40వరకు కేసులొస్తుంటాయి. ఏపీలోనే అతిపెద్దదైన ఈ మానసిక ఆస్పత్రిలో ప్రభుత్వం సహకారంతో మరిన్ని సేవలు అందజేస్తాం.

# చేసేది వస్త్ర వ్యాపారం
# క్రికెట్ అసోసియేషన్ వస్త్రాపహరణం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చిన ఆయన తమ్ముడు రోహిత్ రెడ్డి కూడా ఆయనకు తెలియకుండానే అప్పటి కప్పుడు ఉపాధ్యక్షుడై పోయారని దుయ్యబట్టారు. అన్నదమ్ములిద్దరూ ఒకే కార్యవర్గంలో వుండడం నిబంధనలకు విరుద్ధమైనా కొనసాగుతున్నారని ఆరోపించారు.. కోశాధికారి గా నిధులపై కన్నువేసిన గోపీనాథ్ రెడ్డి ఈసారి ఏకంగా కార్యదర్శి అయ్యారని, కోశాధికారి కావడానికి గుంటూరు సంఘం పేరిట ఇక్కడికి వచ్చిన గోపి నాథ్ రెడ్డి 2022లో విచిత్రంగా నిబంధనలకు విరుద్ధంగా విజయనగరం సంఘం నుంచి కార్యదర్శి కావడం గమనార్హం అన్నారు. వస్త్ర వ్యాపారం చేసే గోపీనాథ్ రెడ్డి, ఫార్మాస్యూటికల్ బిజినెస్ చేసే శరత్ చంద్రారెడ్డి, రియల్ ఎస్టేట్ చేసే రోహిత్ రెడ్డిలకు అసలు క్రికెట్ తో గాని, క్రికెట్ సంఘాలతో గాని సంబంధం లేదన్నారు. పులివెందులలో 40 కోట్ల రూపాయల అసోసియేషన్ నిధులతో స్టేడియం నిర్మించే పనులను ప్రారంభించి సీఎం జగన్ మెప్పుకోసం పాకులాడుతున్నారన్నారు. ఒక రాష్ట్రంలో అంతర్జాతీయ మ్యాచులు జరిగే స్టేడియం ఒకటే ఉండాలన్నది సుప్రీంకోర్టు నిబంధన అయినప్పటికీ ఏపీలో ఇప్పటికే విశాఖపట్నంలో విజయవాడలో అంతర్జాతీయ స్టేడియంలు ఉన్నాయన్నారు. ఆంధ్రా కే తలమానికమైన విశాఖపట్నం క్రికెట్ స్టేడియానికే ఈ దొంగల ముఠా టెండర్ పెట్టిం భోగాపురంలో తాము కొనుగోలు చేసిన భూములు పక్కన 40 ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా కేటాయింపజేసి గుజరాత్ తరహాలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం కడతామని కబుర్లు చెబుతూ విశాఖపట్నం స్టేడియం కమర్షియల్ కాంప్లెక్స్ గా మార్చాలనే స్కెచ్ ను తెరమీదకు తీసుకొచ్చారన్నారు. బీసీసీఐ అధ్యక్షులుగా పనిచేసిన డివి సుబ్బారావు వంటి మహోన్నతులు కలగా, ధోనీ మొదటి సెంచరీ చేసిన స్టేడియం గా, వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరిట ఉన్న ఈ స్టేడియాన్ని వైయస్సార్ ప్రభుత్వమే పెద్దలే కబ్జా చేయాలని చూడటం దురదృష్టకరమన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిధులను కాజేసేందుకు సొంతగా క్రికెట్ లీగ్ సృష్టించి కోట్ల రూపాయల దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ను చేజిక్కించుకొని, వందల కోట్ల నిధులు దుర్వినియోగం చేసిన శరత్ చంద్రారెడ్డి ,చేస్తున్నామన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిధులను గోపీనాథ్ రెడ్డి తన వ్యాపార అవసరాలకు వినియోగించారనే ఆరోపణలు కూడా ఉన్నాయన్నారు. అసోసియేషన్ నిధులను తమకు నచ్చిన బ్యాంకులకు మార్చి ఫలితంగా భారీగా సొంత వ్యాపారాల కు రుణాలు పొందారనే ఆరోపణలు కూడా ఉన్నాయని వెల్లడించారు. 2019 నుంచి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వ్యవహారాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతోపాటు బీసీసీఐ కూడా దృష్టి సారించాలని, ఈ సమావేశంలో చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పి వి స్ న్ రాజు, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్తలు నాగలక్ష్మి చౌదరి, కిరణ్ ప్రసాద్, త్రివేణి, మంత సుధ, రూప పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో కనీసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అమలు ఎన్నికల కమిషన్ ఆదేశాలను జిల్లాలో పక్కాగా అమలు చేయాలని చెప్పారు. పాడేరు డివిజను మన్యం జిల్లా, విజయనగరం జిల్లాల నుండి బదిలీ పై వచ్చిన తాహాశీల్దారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎటువంటి రాజకీయ ఒత్తిడి,సమస్యలు ఉండవని చెప్పారు. కమ్యూనికేషన్ సిగ్నల్ సమస్య కొన్ని చోట్ల ఉంటుందన్నారు. గిరిజనులతో సౌమ్యంగా మంచిగా వ్యవహరించాలని సూచించారు. కొత్తగా వచ్చిన అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని అన్నారు. ఓట్లను తొలగిస్తే విధిగా జిల్లా ఎన్నికల అధికారి అనుమతి తీసుకోవాలని చెప్పారు. కంప్యూటర్ ఆపరేటర్లపై ఆధార పడకుండా అన్ని పనులు స్వయం చేసుకోవాలన్నారు. అన్ని మండలాలల్లోను ఉత్సాహవంతులైన డిప్యూటీ తాహాశీల్దారులు ఉన్నారని నిర్వహించాలని చెప్పారు. వారితో కలిసి ఎన్నికల విధులు విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్ పాడేరు, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓలు వి. అభిషేక్, సూరజ్ గనోరే, డి. ఆర్.వి.వి.రమణ, ఎస్ డిసిలు వి వి ఎస్ శర్మ, అంబేద్కర్, కొత్తగా వచ్చిన పాడేరు, ముంచంగిపుట్టు, కొయ్యూరు, జి.కె.వీధి, చింతపల్లి, తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సన్నద్ధత సమీక్షా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

వహించకూడదన్నారు. ఎన్నికల సన్నద్ధతపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నోడల్ అధికారులు వారి వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను నిర్వహించాలన్నారు. పెండింగులో ఉన్న ఫారం-6, తదితరమైన వాటిపై నియోజక వర్గాల వారీగా సమీక్షించారు. పెండింగులో ఉన్న ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి ఎలక్టోరల్ పై తీసుకుంటున్న చర్యలు పై కలెక్టర్ కు వివరించారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గంపై ఆర్డీఓ డాక్టర్ యస్. భరత్ నాయక్ ఎలక్టోరల్ నమోదు, తొలగింపులపై కలెక్టర్ కు వివరించారు. సిఫ్టింగ్, చేర్పులకు సంబంధించి జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారంగా ఎలక్ట్రోరల్ మార్పులు, తొలగింపులు, తదితరమైనవి చేయాలని ఆదేశించారు. తొలగింపులు, చేర్పులుపై జాగ్రత్తగా చూడాలని చెప్పారు. ఎలాంటి తప్పు జరిగినా ఈఆర్వోలు బాధ్యత వహించాలన్నారు. బిఎల్ఓలకు డెత్ కేసులపై అవగాహన ఉంటుందని పేర్కొన్నారు. డెత్ కేసులపై ఆధారాలు జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు. తప్పుడు డోర్ నంబర్లు, ఫారం వైజ్ గా డేటా అందజేయాలన్నారు.. స్వీప్ కు సం బంధించి ఎన్ని సమావేశాలు నిర్వహించారో డిఆర్డిఎ పిడి ని అడిగి తెలుసుకొని, ఎన్నికల కమీషన్ జారీచేసిన సూచనలు చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మరుగుదొడ్ల, ర్యాంప్స్ లపై ఎపిసి అడిగి తెలుసుకొని పూర్తి కాని పనులు తక్షణ మే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశి ంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు పై ఎలాంటి అశ్రద్ధ వహించకూడదన్నారు. ఎన్నికల నిర్వహణ సిబ్బంది, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులపై కలెక్టర్ కు వివరించారు.**

ఈ సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, ఆర్డీఓలు డాక్టర్ యస్. భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, ఉప కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, నోడల్ అధికారులు డిపిఓ రవి కుమార్, జడ్పీ సీఈవో వెంకటరామన్, డిఆర్డిఎ పిడి విద్యాసాగర్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసాదరావు, ఎపిసి జయ ప్రకాష్, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, హౌజింగ్ పీడీ గణపతిరావు, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతో సుస్థిర ప్రగతి: బోనెల విజయ్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వంలోకి ఎవరైనా రావచ్చు పార్టీ గురించి కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. వైసీపీ నాయకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైకాపాలనలో సర్పంచులు, ఎంపీటీసీలకు పూర్తిగా విలువ లేకుండా చేసిన ఘనత సైకో జగన్ అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినట్లు గ్రామాల్లో సర్పంచులు ,ఎంపిటిసి వ్యవస్థలు పూర్తిగా అందుబాటులోకి తెచ్చి వారికి గ్రామాల్లో అభివృద్ధి చెందే విధంగా పూర్తిగా సపోర్ట్ చేస్తుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ సీఎం జగన్ నాలుగున్నర వేలు పూర్తిగా విప్లమయ్యారని అంటూ ప్రజలందరూ గమనించి తెలుగుదేశం జనసేన ప్రభుత్వానికి ఆదరించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ఓటే ఆయుధంగా ప్రతి ఒక్కరు వినియోగించాలని అన్నారు. తను కూడా నియోజవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరడం జరిగినది. అనంతరం గ్రామ ప్రజల వద్దకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందించడం జరిగింది. ఈ మేనిఫెస్టో ద్వారా మహిళలకు సూపర్ సిక్స్ పథకాల ద్వారా నేరుగా లబ్ధి పొందుతారని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనెల విజయ్ చంద్ర తో పాటు గొట్టాపు వెంకటనాయుడు, పోలా సత్యనారాయణ ,బోనె చంటి, వంగపండు నీలకంఠం, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాలో రెండు ఇండస్ట్రియల్ క్లస్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

పనులు వేగవంతం చేయాలన్నారు. మెరకముడిదాం మండలం గర్భాం వద్ద సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్స్, బీమాలి వద్ద మామిడి తాండ్ర తయారీ క్లష్టర్‌లను ఏర్పాటు చేయడానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వివిధ పథకాల క్రింద ఇప్పటివరకు అనుమతులు మంజూరు చేసిన యూనిట్లను వెంటనే ప్రారంభించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు డిఐసి, కెవిఐసి, కెవిఐబిల ద్వారా సుమారు 1152 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందని, వీటిలో ఇప్పటివరకు 681 యూనిట్లు ఏర్పాటు అయ్యాయని చెప్పారు. మిగిలినవాటిని స్థాపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలు, ఎపిఐఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడల స్థాపనకు పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి తగిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు.

వివిధ పరిశ్రమలకు భూముల కేటాయింపులు, భూముల స్థితిలో మార్పులు, అభివృద్ధి, ఎంఎస్ఎంఇ సంమృద్ధి సర్వే, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, వివిధ పరిశ్రమల విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. భూ సంబంధిత అంశాలపై దృష్టి పెట్టి తగిన చర్యలను తీసుకోవాలని ఆర్డిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ ఆర్.పాపారావు, డిడి నాగేశ్వర్రావు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహన్, వ్యవసాయశాఖ జెడి తారకరామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, మత్స్యశాఖ డిడి నిర్మలాకుమారి, జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్‌రాజా, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, పరిశ్రమల శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్య ప్రదాయిని డా. హెూమి బాబా కేన్సర్ ఆసుపత్రి

## జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :డా. హెూమి బాబా కేన్సర్ ఇనిస్టిట్యూట్ అనకాపల్లి జిల్లాకే ఆరోగ్య ప్రదాయినిగా నిలచిందని జిల్లా కలెక్టరురవి పట్టన్ శెట్టి చెప్పారు. శుక్రవారం అగనంపూడిలో గల డా.హెూమి బాబా కేన్సర్ ఆసుపత్రి లో కొత్తగా నిర్మించిన బ్రాసి థెరఫీ సూట్ ( బ్రాచి తెరిపి సూట్ ) బ్లాక్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో మంది కేన్సర్ బారిన పడినవారికి ఈ ఆసుపత్రి వరప్రసాదినిగా మారి సేవలందించడం అనకాపల్లి జిల్లాకే గర్వకారణ మన్నారు. అంతే కాకుండా జిల్లాలో వున్న అనేక మందికి వివిధ వైద్య సదుపాయాలు అరదిస్తున్నారని చెప్తూ ఇక్కడ చికిత్సలు ఉచితంగా అందించడం మరో ప్రత్యేకతగా నిలచిందన్నారు. ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య విధానాలు, చికిత్సలు, సేవలు అందిస్తున్న డాక్టర్లు ఇతర సిబ్బందిని గూర్చి అడిగి తెలుసుకున్నారు, వారిని అభినందించారు. ఆసుపత్రి వాతావరణం ఎంతో ఆహ్లాదంగా వుండడమే కాకుండా అధికారులు, వైద్యులు, సిబ్బంది చూపించే వాత్సల్యంతో వచ్చిన రోగులకు తక్షణ ఉపశమనం కలుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరక్టర్ బార్క్ ప్రతినిధి డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ.హేమంత్, ముఖ్య ప్రణాళికాధికారి జిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# కదలిరండి తెలుగుదేశం కార్యకర్తల్లారా!

## - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



అనకాపల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలో ఫిబ్రవరి 5 వ తేదీన ఆదివారం నాడు నిర్వహించనున్న రా.. కదలి రా.. సన్నాహక సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం కార్యకర్తలు తరలిరావాలని బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా, పార్టీ ముఖ్య నేతలు, జిల్లా టీడీపీ నాయకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత అధికార పార్టీ మోసపూరిత పాలనతో విసిగిన తెలుగు ప్రజల నాడి - వేడి సభా వేదికగా బాబు కావాలి, బాబుతోనే మా భవిష్యత్ అని తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ నారా చంద్రబాబు నాయుడు అని, బాబు తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని జిల్లా దద్ధరిల్లేలా తెలుగుదేశం అంటే తెలుగు ప్రజల గుండె చప్పుడు అని అధికార పార్టీ నాయకులకు వినిపించేలా అక్కాచెల్లెళ్లు, అన్నా, తమ్ముళ్లు కదలి రావాలని ఆయన కోరారు.

# జిల్లాలో విజయవంతంగా ఆడుదాం ఆంధ్ర

## -రెవెన్యూ డివిజనల్ అధాకారి ఏ.చిన్నికృష్ణ




అనకాపల్లి, ఫిభ్రవరి 2, మేజర్ న్యూస్ జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగిందనిరెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.చిన్నికృష్ణ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జల్లాలోనియువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబాడీ, బాడ్మెంటన్ ఆటలలో జిల్లా వ్యాప్తంగా యువతీ యువకులు వివిధ స్థాయిలలో పోటీపడ్డారని చెప్పారు. క్రీడలను నిర్వహించడంలో ముఖ్యభూమిక పోషించిన మండలాధికారులు, జిల్లా వ్యాప్తంగా వున్న పి.డి.లు కోచ్ లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాఫ్ బోర్డు మెంబర్ శ్రీనివాసరావు, పవర్ లిఫ్టర్ కుసుమ, అనకాప్ల ఎంపిడివో, డిప్యూటీ తాశిల్దార్ డిఎస్.డి.వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించిన పీపీఎల్

విశాఖపట్నం, మేజర్ న్యూస్ :మ్యూజిక్ లైసెన్సింగ్ విషయంలో ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (పీ పీ ఎల్ ) నోవెక్స్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధికారాలను సమర్థిస్తూ తీర్పుని బాంబే హైకోర్టు. వెలువరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు కాపీరైట్ యజమానులుగా లైసెన్సను జారీ చేసేందుకు కాపీరైట్ సొసైటీలుగా నమోదు చేయడాన్ని కోర్టు సమర్ధించిందని ఈ తీర్పు సౌండ్ రికార్డింగ్లకు లైసెన్స్ ఇవ్వడానికి యజమాని హక్కుల పరిధికి సంబంధించిన సుదీర్ఘ చర్చనువిజయవంతంగా ముగించిందన్నారు .ఈ న్యాయ పోరాటంలో ఈ విజయం పీపీఎల్ కు మాత్రమే కాకుండా మొత్తం సంగీత పరిశ్రమకు సంబంధించినవిజయం అని అన్నారు. కాపీరైట్ మ్యూజిక్ ను వాడుకోకుండా పీపీఎల్ కు మరింత అధికారాలను అందిస్తుందన్నారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో కళాకారులు వారుఅందించిన సంగీతానికి తగ్గ ఫలితాన్ని పొందుతారని వారి సంగీతం కూడా పరిరక్షించబడుతుందని ఈ విజయం కళాకారుల హక్కుల సంరక్షకునిగా పీపీఎల్ యొక్క స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందన్నారు

# హాకీ క్రీడాకారుల వల్ల పాలవలస గ్రామానికి పేరొచ్చింది



గుర్ల,ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్ ) : హాకీ క్రీడాకారుల వల్ల పాలవలస గ్రామానికి మంచి పేరొచ్చిందని వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలో పాలవలస గ్రామానికి చెందిన హాకీ క్రీడాకారులను ఆ గ్రామ పెద్దలు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంతమంది విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు బానిసలయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అయితే పాలవలస విద్యార్థులు, యువకులు క్రీడ పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్టతలు తీసుకురావడం ఆనందదాయకమన్నారు. అనంతరం బండారు బంగార్రాజు మాట్లాడుతూ పాలవలస గ్రామానికి క్రీడారంగంలోఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుమారు 50 వేలు విలువైన క్రీడా సామగ్రిని బండారు బంగార్రాజు క్రీడాకారులకు అందజేశారు. అంతేగాక క్రీడాకారులకు కావలసిన సౌకర్యాలు భవిష్యత్తులో కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా హాకీలో రాణించిన క్రీడాకారులను, కోచ్ రమేష్ మాస్టర్ ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అప్పలనాయుడు, భాస్కరరావు, నారాయణరావు, రామునాయుడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



డెంకాడ ఫిబ్రవరి2(మేజర్ న్యూస్):డెంకాడ మండలం గుణుపూరుపేట గ్రామంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అత్యవసర రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరం కు విశేష స్పందన లభించింది. జిల్లాలో రక్తం నిల్వలు కొరత కారణంగా మరియు తలసేమియా పిల్లలు , గర్భిణి స్త్రీల కొరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామాష్ తెలిపారు .రక్తదానం ప్రాణదానం తో సమానం అని, ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన అందరూ కూడా రక్తదానం చేయొచ్చని, తెలియజేశారు, ఈ రక్తదాన శిబిరంలో 53 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యుడు రఘు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ముగ్గురు ప్రాణాలు కాపాడొచ్చు అని తెలియజేశారు, రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, రఘు,విజయ్ , కళ్యాణ్, విజయ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ తదితరులు పాల్గొన్నారు

# అన్ని దుకాణాలు, సంస్థలు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవాలి : ఉప కార్మిక కమిషనర్

విజయనగరంటౌన్ ఫిబ్రవరి 02:(మేజర్ న్యూస్):రాష్ట్ర దుకాణాలు, సంస్థల చట్టం -1988 ప్రకారం జిల్లాలో గల అన్ని దుకాణాలు, సంస్థలు తప్పనిసరి గా రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవలసి వుంటుందని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇప్పటి వరకు చేయించుకోని సంస్థల యజమానులు ఈ నెల 29వ(ఫిబ్రవరి)లోగా తమ సమీప మీ -సేవా కేంద్రంలో గాని, గ్రామ వార్డు సచివాలయంలో గాని తగిన రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించు కోవాలన్నారు. రుసుము చెల్లించి రశీదుతో పాటు ధృవీకరణ పత్రం పొందాలని సూచించారు. సంస్థలో కార్మికులు పని చేస్తున్నా లేకపోయినా రిజిస్ట్రేషన్ రెన్యువల్ తప్పనిసరిగా చేయాల్సి వుంటుందని పేర్కొన్నారు. ఆయా సర్టిఫికేట్ ను వారి సంస్థల్లో ప్రదర్శించవలసి వుంటుందన్నారు

# స్పందనకు 105 వినతులు

పాడేరు,ఫిబ్రవరి 2,మేజర్‌న్యూస్ :సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లు వెత్తాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట్ ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల



నుండి 105 వినతులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారులు, వంతెన నిర్మాణాలు, విద్యుత్తు సమస్యలు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పంపిణీపై వినతులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. అధికారులు స్పందనకు హాజరై ఫిర్యాదులు పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు.స్పందనల స్వీకరించిన వినతులు పాడేరు మండలం దేవాపురం పంచాయతీ వి. గదబఊరు నుండి కుమ్మరిపాలెం వరకు, డప్పాడ గ్రామం నుండి జర్రిగరువు గ్రామం వరకు మిషన్ కనెక్ట్ పాడేరు లో మంజూరు చేసిన రోడ్డు పనుల పూర్తి చేయాలని సర్పంచ్ కిల్లు పరమేశ్వరి వినతి పత్రం సమర్పించారు.హుకుంపేట మండలం జర్రకొండ పంచాయతీ సరియా గ్రామం నుండి గనిక గ్రామం వరకు గ్రావెల రోడ్డు నిర్మించాలని సర్పంచ్ కొర్రా చిట్టిబాబు వినతి పత్రం అందజేసారు.అరకు వ్యాలీ మండలం బొండాం పంచాయతీ జయంతి వలస గ్రామానికి చెందిన కిల్లో బుజ్జిబాబు వ్యవసాయ పనులు



నిర్వహించడానికి పవర్ వీడర్ కోసం దరఖాస్తు చేసారు.పాడేరు మండలం సలుగు ఎంపిటిసి చిప్పాడ మీనా సలుగు సచివాలయం భవనానికి విద్యుత్తు సదుపాయం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ పరిధిలోని మాలగుమ్మి, శరభపుట్టు, కుజభంగి, సరియాపల్లి గ్రామాలకు తాగునీటి సదుపాయాలు కల్పించాలని సర్పంచ్ వి.రత్న వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ డిసి, వి.వి.ఎస్. శర్మ, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. ఐ.కొండలరావు, ఇ ఇ కొండయ్య పడాల్, డి.వి. ఆర్. ఎం. రాజు, పంచాయతీ రాజ్ ఇ ఇ టి. డి. ఆర్. డి. ఏ, పి.డి. వి. మురళి, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు

## రాజయ్యపేట,పెడతీనార్ల లనుండి టీడీపీలోకి చేరిక



నక్కపలి, ఫిబ్రవరి 2 మేజర్‌న్యూస్:రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగలపూడి అనిత, నక్కపల్లి మండలం టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య,రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు,సొసైటీ అధ్యక్షులు పిక్కి కొదందరావు సమక్షంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పిక్కి సత్యరావు వైయస్సార్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే అనిత టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే పెడతీనార్ల గ్రామం నుండి మాజీ ఎమ్మెల్యే అనిత,మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ పిక్కి కొర్లయ్య ,చినతాతారావు,నాగేశ్వరరావులుసమక్షంలో బొంది దేవుడు,రాములుకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోసల శ్రీకాంత్,ఐటీడీపీ జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు,మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరిపిల్లిఅప్పలరాజు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పిక్కి చిన్నతాత,బోంది బాబురావు,వాసపల్లి శివాజీ,వాసపల్లి రాము,కారే తాతాజీతదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలే పేదలకు మూలస్థంబాలు

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

**- అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి రూ. 37.45 కోట్ల రూపాయల లబ్ధి**

**- కె.కోటపాడులో రెండో రోజు గడపగడపకు కార్యక్రమం**



దేవరాపల్లి / కె.కోటపాడు, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : పేద కుటుంబలకు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవన విధానంలో మూలస్థంబాలుగా నిలిచా యని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఆయన కోటపాడులో పర్యటించారు. తొలుత బారతరత్న బి.అర్.అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పించి గడప గడపకు వెళ్ళి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి రూ.37.45 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో మేలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సర్పంచ్ రెడ్డి అరుణ, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5న చంద్రబాబు రాక

**- సభాస్థలి ఏర్పాట్లకు టీడీపీ నేతల భూమిపూజ**



దేవరాపల్లి / కె.కోటపాడు, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : రా..కదలిరా కార్యక్రమంలో భాగంగాఈనెల 5వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు జిల్లా పర్యటనకు రానున్నారని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుఅన్నారు. మండలంలోని గుండుపాలెం గ్రామ సమీపంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు సభావేదిక ఖరారు కావడంతో సుమారు రెండు లక్షల మందిప్రజలు పాల్గొనేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లును చేసేందుకుశుక్రవారం భూమి పూజ చేశారు. మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి పీవీజీ కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ చిరంజీవి రావు విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రా..కదలిరా కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు రానున్నారని తెలిపారు. ఒకేఒక్క ఛాన్స్ అంటూ సంస్థల్ని నిర్వీర్యం చేశారని, వ్యవస్థల్ని భ్రష్టు పట్టించినసీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకునిర్వహించిన రా కదలిరా కార్యక్రమానికి నిర్వహిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌పునర్వ్యవస్థీకరణకు రాష్టంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుఆవశ్యకత ఉందన్నారు. మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీజెండా ఎగరవేయడం ఖాయమని చిరంజీవి రావు అన్నారు. అనకాపల్లి జిల్లాఅధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖఅనకాపల్లి జిల్లాలలో నిర్వహించే చంద్రబాబు సభను అఖండ విజయంసాధించేలా అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాడుగులమాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైలాప్రసాదరావు, చోడవరం మాజీ ఎమ్మెల్యే పి వి ఎస్ ఎన్ రాజు, గూడూరు మల్లునాయుడు, బత్తుల తాతయ్య బాబు, పైలా అప్పలనాయుడు, జనసేననాయకులు రాయపురెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

**- ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**



దేవరాపల్లి, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : మండలంలోని రైవాడ పంచాయతీ శ్రీరాంపురం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పాతవాలాబుకు చెందిన దిప్పల దేవుడమ్మ (38), దిప్పల దేముడు (25) వదిన, మరిది కలిసి దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా శ్రీరాంపురం మలుపు వద్ద లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా 108 లో కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దేవుడమ్మ మృతి చెందగా, దేముడుకు వైద్య సేవలు అందిస్తున్నారు.

# ఎన్నికల వేళ వలసల వల

**జి.మాడుగుల, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలో రాజకీయ వలసలు కొనసాగుతుంది. ఎన్నికలు సమయం అసన్నమవుతున్న కొద్ది అన్ని రాజకీయ పార్టీలు కర్యర్తలను ఆకర్షించడానికి ఆరాట పడుతున్నాయి. తాజాగా వైసిపి పాడేరు నియోజక వర్గ సమన్వయ కర్త విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన తెదేపా, బిజెపి కార్యకర్తలు వైసిపి లో చేరారు. ఈ సందర్భంగా వైసిపి నేత విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు వైసిపి వైపు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. మండలంలో వంజారి పంచాయతీ గొందిమెలిక, చింతలపాడు, పద్మ పురం, భూసుపల్లి, తోకచిలుక , డింబురు పాడు, డిప్పాల మెట్ట, బద్ధి మెట్ట, సరియ, గొప్పుల పాలెం గ్రామాలకు, చెందిన టీడీపీ, బీజేపీ, జనసేనా పార్టీ నుండి పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు సమక్షంలో పార్టీలో స్వచ్ఛందంగా చేరారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గ్రామము లో గడప వద్దకే చేరువయ్యే విధంగా సుపరి పరిపాలన కొనసాగిస్తున్నారు. కాబట్టి ఈరోజు ప్రతిపక్ష పార్టీలు నుండీ వచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రజలు చేరుతున్నారని అన్నారు.పలు పార్టీలో నుండీ చేరినా వారు కొర్ర అప్పారావు బీజేపీ సీనియర్ నాయకులు, పద్మ పురం వార్డు సభ్యులు సారే బాలబాబు, పద్మపురం గ్రామ టీడీపీ వార్డు సభ్యులు కొర్ర మోహన్ రావు, వంతల రాము , టీడీపీ బీజేపీ సీనియర్



నాయకులు పాంగి ఆనందరావు, కొర్ర లక్ష్మణరావు, జగ్గందొరా రాంబాబు , గల్లెల రాముర్తి, కొర్ర రమేష్, కిల్లో బుజ్జి బాబు, కిల్లో సన్యాసిరావు, జగ్గం దొర చైతన్య, మరియు కార్యకర్తలకు సుమారు రెండు వందల మందికి కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుర్మణీ మత్యకొండం నాయుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎస్ రామక్రిష్ణ, సర్పంచ్ కిముడు రాంబాబు, మాజీ సర్పంచ్ వంజరి సీతారాం నాయుడు, మాజీ జిల్లా కార్యదర్శి కూడ సురేష్ కుమార్, లువ్వాశింగి ఎంపీటీసీ గబ్బడి సన్యసిదొరా,, లంబసింగ్ సర్పంచ్ కొర్ర రఘునాథ్, ఎంపీటీసీ నాగమణి, డౌనురు ఎంపీటీసీ అప్పారావు, సీనియర్ నాయకులు వంజరి సత్యనారాయణ , సచివాలయం కన్వీనర్ బోనంగి బాలయ్య పడాల్, తదితరులు పాల్గొన్నారు,

## నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నారాయణ రావు



అచ్యుతాపురం మేజర్ న్యూస్.అచ్చుతాపురం మండల పోలీసు స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ నారాయణరావు ఇప్పుడు వరుకు గోల్కొండ పోలీసు స్టేషన్లో విదులు నిర్వహించిన ఎస్ ఐ నారాయణరావును బదలీ పై అచ్చుతాపురం పోలీసు స్టేషన్కు బదిలీ అయ్యారు శుక్రవారం అయిన అచ్చుతాపురం పోలీసు స్టేషన్ లో విధులకు హాజరు అయ్యారు.

## రోడ్ల. బాగు చేయమంటూ సంతకాలు స్వీకరించిన సిపిఎం నాయకులు



అచ్యుతాపురం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్..అచ్చుతాపురం నుండి అనకాపల్లి వెళ్లే గుంతలు పడిన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన కొత్త రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు హరిపాలెం గ్రామంలో ప్రజలతో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కే .రామ సదాశివరావు మాట్లాడుతూ ఈ రోడ్లో అనకాపల్లి ప్రయాణించాలంటేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఈ ప్రభుత్వానికి ప్రజలు బాధపట్టదా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాల సేకరణలో పాల్గొంటున్నారని ప్రభుత్వం వెంటనే శాశ్వతంగా రోడ్డు వెయ్యాలని లేదంటే ప్రజల ను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము, సిపిఎం సీనియర్ నాయకులు బుద్ధ రంగారావు, కన్నుం నాయుడు, పరదేశి నాయుడు, బాబురావు, బి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిరియాలకు మార్కెట్ డిమాండ్ : మంచి ధరకు అమ్మండి

### రైతులకు కలెక్టర్ సూచన



పాడేరు: ఫిబ్రవరి :02 మేజర్ న్యూస్ :మిరియాలకు మార్కెట్ లో అత్యధిక డిమాండు తో పాటు మంచి ధర కూడా ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. పాడేరు మిరియాలకు జాతీయంగా మంచి నాణ్యత ఉన్నందున మిరియాల రైతులు ఆచితూచి మంచి ధరకు అమ్మకాలు చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. చిక్మగలూరు, మడిగిరి, ఇడుక్కి, మంగళూరు, పుత్తూరు, గోవా, కొచ్చిన్ తదితర ప్రాంతాల్లో మిరియాలు కేజీ కనీసం రూ. 560 నుంచి గరిష్టంగా రూ. 600 ల వరకూ ధర పలుకుతోందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో గిరి రైతులు కనీస ధర కంటే అధిక ధరకు అమ్మాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెల్ల మిరియాలకు మరింత మంచి ధర ఉందన్నారు. తెల్ల మిరియాలకు కేజీ రూ. 685 లు ధర పలుకుతోంది అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో మిరి యాల రైతులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నామని, వారికి మిరియాలు వలిచి శుభ్ర పరిచే యంత్రాలు 75 శాతం రాయితీతో అందిస్తున్నామని, రైతులు మంచి నాణ్యత వచ్చే విధంగా వాటిని శుభ్రం చేయడం ద్వారా మిరియాలకు మరింత డిమాండ్, ధర లభించేలా కృషి చేయాలని కోరారు. తగు సలహాలు, సూచనలకు స్పైస్ బోర్డు అధికారులను సంప్రదించాలని సూచించారు.

## వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి తప్పించుకోలేరు




పాడేరు:పిబ్రవరి 02,మేజర్ న్యూస్ :వైయస్ ఆర్ సిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారం చేసి రాబోయే రోజుల్లో తప్పించు కోలేరని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమేలి. చిట్టిబాబు రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం, కొర్రు రామ్మూర్తి అధికార ప్రతినిధి కొట్టగుల్లి రమేష్ నాయడు.లు సంయుక్తంగా హెచ్చరించారు.వారు స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ... వైఎస్ఆర్సిపి పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు, ఎంపీ గొడ్డేటి. మధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, లు చింతపల్లి మండలం ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం విశ్వేశ్వర రాజు బినామీ కాదు అన్నారు కాదా... మీరు బినామీ కాకపోతే ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టు తీర్మానం ఎలా అయ్యిందని . దీనికి సమాధానం చెప్పగలరా...?అని ప్రశ్నించారు.బోయ వాల్మీకులు, బెంతు, ఒరియలు అసెంబ్లీలో ఆదివాసి ప్రాంతం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు ఎంపీలు తీర్మానం చేసింది నిజమా కాదా...? అదే లేదనుకుంటే పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసిన కాపీ పార్లమెంటులో చదివి వినిపించి ఖచ్చితంగా బెంతు ఒరియాలు, బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేర్చమని చెప్పాడా లేదా...? అది వాస్తవమ కాదా....? అని నిలదీశారు.మేము సూటిగా మిమ్ములను ప్రశ్నిస్తున్నమని సమాధానం చెప్పగలరా...?అని ప్రశ్నించారు,పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి పై అనవసర ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకోబోమని ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరిస్తున్నామన్నారు. గిడ్డి ఈశ్వరికి ఉన్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక,తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇక మీదట ఆలా చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, రాబోయే ఎన్నికల్లో వైయస్ ఆర్ పార్టీకి గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకురావడం కోసం హహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.పాడేరు నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మునుముందు వేలాదిమంది తెలుగుదేశం పార్టీకి చేరబోతున్నారని,గిడ్డి ఈశ్వరి ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజాధరణ ఉందని అన్నారు. నియోజకవర్గానికి గిడ్డి ఈశ్వరి మాత్రమే పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల వారిని కలుపుకొని వెళ్లే మనస్తత్వం ఉన్నటువంటి వ్యక్తి ఏకైక నాయకురాలు గిడ్డి ఈశ్వరి అని ప్రజలు అభిప్రాయపడుతున్నారని అని వారు అన్నారు.ఇక పైన కూడా పాడేరు నియోజకవర్గం లో అత్యంత మెజారిటీతో తెలుగుదేశం పార్టీ తరఫున అత్యంత మెజారిటీతో గిడ్డి ఈశ్వరి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు

## దేవరాపల్లి తహసీల్దార్ గా లక్ష్మీనారాయణ



దేవరాపల్లి, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : దేవరాపల్లి తహసీల్దార్ గా జి లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన ఎన్నికల బదిలీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి నుంచి దేవరాపల్లి వచ్చారు. దేవరాపల్లి మండలం నుంచి శ్రీకాకుళం జిల్లా కవిటి మండలానికి బదిలీ అయిన తహసీల్దార్ ఎం. లక్ష్మి నుంచి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ లక్ష్మీనారాయణను స్థానిక డిప్యూటీ తహసీల్దార్ ఎస్. సురేష్, సీనియర్ సర్వేయర్ గోవిందరాజుతో పాటు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.

## రబీ రెండో పంటపై రైతులకు అవగాహన

**- పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు**



దేవరాపల్లి, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : రబీ రెండవ పంటపై వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రమైన దేవరాపల్లిలోని సంత తోట దగ్గర ఉన్న పొలంలోని మినుము, నువ్వులు పంటలను మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మతో కలిసి కొండంపూడి శాస్త్రవేత్తలు డాక్టర్ రాజ్ కుమార్, డా" సౌజన్య, డా "బాబు కలిసి పొలాలను పరిశీలించారు. వేరుశనగ లో వేరు మొదలు కుళ్లు తెగులు (కాండం మొదలు), పొలంలో వదలి పోయిన మొక్కను పీకి మొదలు రైతులకు చూపించి, తెగుళ్లను గుర్తించి వాటి గురించి రైతులకు స్పష్టంగా తెగుళ్లు ఎలా సోకుతుంది, వాటి నివారణ చర్యలు ఎలా చేపట్టాలని రైతులకు సూచనలు ఇచ్చారు. కాపరాక్షి క్లోరైడ్ మందును 3 గ్రాములు 1 లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లు తడిచే విధముగా పిచికారి చేయాలని, మినుము లో బూడిద తెగులు ఆకులు మీద బూడిద రంగు మారిన ఆకులను గుర్తించి రైతులకు చూపించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పి ప్రోఫికోనజోల్ 1 లీటరు నీటికి 1 మిల్లీ గ్రాముల మందును కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్ కుమార్, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## జలం కోసం జాముల వీధి గ్రామస్తుల కష్టాలు



జి మాడుగుల ఫిబ్రవరి 02 మేజర్ న్యూస్.మన్యంలో తాగు నీటి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ఇప్పటికీ కొన్ని గ్రామంలో తాగు జలాలు అందుబాటులో లేకుండా పోయింది. మండలంలోని బోయితిలి పంచాయితీ జాములవీధి గ్రామములో నీటి కొరత తీవ్రంగా వుంది. ప్రభుత్వాలు మారిన ఎవ్వరు కూడ పట్టించుకోలేదని, సుమారు 35 కుంటబాలు బ్రతుకుతున్న ఈ గ్రామంలో ఇప్పటి వరకు ఎలాంటి తాగునీటి సదుపాయం కల్పించలేదని గ్రామస్తులు తెలిపారు. ఇక్కడ గిరిజనులు త్రాగునిరు కోసం ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తెచ్చుకొనే పరిస్థితి నెలకొంది. గిరిజన బ్రతుకులు అధికారం లో వున్నా నాయకులు పట్టించు కొరా అని అవేదన వ్యక్తం చేశారు. ఓట్లు కోసం ఇంటింటికి వచ్చే రాజకీయ నాయకులు మా గ్రామంలో నెలకొన్న మంచి నీటి ఎద్దడిని మాత్రం కనిపించడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు.మాకు మంచి నీరు దగ్గర నుండి పైపు లైన్లు కలెక్షన్ ఇప్పించ వలసింది గా ప్రభుత్వనికి వారు వేడుకుంటున్నారు.అలాగే ప్రస్తుతం అధికారం లో నాయకులు కూడా అట్టించికొని పై అధికారులను తెలియజేసి మాకు త్రాగు నీరు వచ్చే విదంగా చేయాలనీ మా గ్రామస్తులు కోరుతున్నరు.

## ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన పాల్మాన్ పేట క్రీడాకారులు.




పాయకరావుపేట ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీల్లో పాల్మాన్ పేట గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులు మొదటి స్థానంలో విజేతగా నిలిచారు.ఈ సందర్భంగాజిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు,ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్ఛార్జ్,పాయకరావుపేట వైకాపా మండల అధ్యక్షులు చిక్కాల రామారావు చేతుల మీదుగా విజేతలకు ప్రైజ్ మనీ అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ,డీఎస్ఓ,జిల్లా ఐటీ వింగ్ పోతంశెట్టి రాజేష్,సర్పంచ్ కోడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఉచిత పశు వైద్య శిబిరం మేనేజర్ కూండ్రపు శేషు ప్రారంభం



అచ్యుతాపురం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్..మునగపాక మండలం కుమార్ పురం గ్రామం హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు ఆ గ్రామంలో విటనేరి క్యాంపు రైతులు అందరితో మాట్లాడి ఈ హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి ఉచితంగా మందులు అందజేశారుహెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు అంతేకాకుండా ఈరోజు ఆ గ్రామంలో లో హెరిటేజ్ డైరీ డాక్టర్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా పాడి 40 పశువులకు డి వార్మింగ్ చేయబడును పాడి రైతు చేయడం జరిగింది అందరితో మాట్లాడి పాడి రైతులు కష్టాలను తెలుసుకున్నారు హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విటనేరి అసిస్టెంట్ సిహెచ్ రాము ఎ. వరహాలు రావు పి. ప్రకాష్ కె. ఈశ్వరరావు టి. రాజీవ్ టి. సోమరాజు ఎ.అన్నపూర్ణ డి. వెంకటలక్ష్మి కె.రాము కె.లక్ష్మి మొదలైన పాడి రైతులు పాల్గొన్నారు

## పరిశుభ్రం తోనే సంపూర్ణ ఆరోగ్యం



దేవరాపల్లి, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రం తోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని పినకోట పీహెచ్సీ వైద్యాధికారి డి. రూప్ చంద్ అన్నారు. ప్రధానంగా వసతిగృహాల్లో ఎటువంటి అనారోగ్యమైన, సిక్ రూపంలో ప్రత్యేకంగా ఉంటే మిగతా వారికి వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయని ఆయన అన్నారు. శుక్రవారం జీనబాడు రి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పినకోట వైద్య సిబ్బంది కుష్టు వ్యాధిపై అవగాహన, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సికిల్ ఎనీ మియా రక్త పరీక్షలు చేశారు. ఏదో వ్యాధులపై తీసుకువచ్చిన జాగ్రత్తల గురించి వసతి గృహంలో ఉండే విద్యార్థులకు ఏ విధంగా ఉండాలో వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు కే మల్లేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ రవి, ఏఎన్ఎం కె.పుష్ప, హెల్త్ అసిస్టెంట్ బి రామరాజు, ఆశా వర్కర్లు నాగమణి తదితరులు ఉన్నారు.

# తిలక్ సంస్కారంతో మాట్లాడు..

## రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు

**పలాస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఎవరి మెప్పుకోసం తిలక్ మా నాయకురాలుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అభ్యంతర కరం అని రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు పేర్కొన్నారు. గతం మరచి మాట్లాడ రాదని హితవు పలికారు పశుసంవర్ధక మంత్రిని పశువుల మంత్రి అని సంబోంధించడం తప్పు అని ఎక్కడా రాసిలేదని పేర్కొన్నారు. నీకు ఓట్లు కావాలని సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకొని మాట్లాడడం ఎంతమాత్రం మంచిది కాదని పేర్కొన్నారు. రాజగోపాల్ రావు, అప్పయ్యదొర ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారు కానీ, ఎన్నడూ ఏళ్ల వ్యక్తిగతంగా ప్రవర్తించలేదు అని పేర్కొన్నారు, శ్రీకాకుళం పార్లమెంటు కు ఎంపీగా గెలవబోయేది రామ్మోహన్ నాయుడు అని తెలియజేశారు. మున్సిపాలిటీ బిసి అధ్యక్షుడు యవ్వారి మోహనరావు మాట్లాడుతూ నీ చరిత్ర ఎవడికి తెలియదని, హుందాగా ప్రవర్తిస్తే మర్యాద ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు, పలాసలో ఇన్ని అఘాయిత్యాలు జరిగితే ఎక్కడ ఉన్నావు తిలక్ అని ప్రశ్నించారు. నీ డిగ్రీ పరీక్ష నీవు రాయలేని అసమర్ధుడువు పదివ తరగతి చదువుకున్న నువ్వు మాకు ప్రశ్నిస్తావ? ధర్మాన ఎత్తుగడలకు బలిపశువు నువ్వు అని ఎద్దేవా చేశారు. నువ్వు శిరీషను విమర్శిస్తావా నీ ఇంట్లో మహిళలు లేరా? శిరీష మీద నీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయించి నప్పుడు ఎక్కడికి వెళ్ళావు తిలక్ అని ప్రశ్నించారు. నీ కుల రాజకీయాలకు కలింగులు అసహ్యించి కొంటున్నారు. నువ్వు జెడ్.పి.టి.సి గా పోటీ చేసినప్పుడు నేను మధ్యవర్తిగా ఎవరి దగ్గర అప్పు తీసుకున్నావు, ఇప్పటికైనా ఇచ్చావా? అని ప్రశ్నించారు. మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడితే గౌరవం ఉంటుందని అన్నారు. కులంకి అప్పలరాజు అన్యాయం చేస్తే ఎక్కడికి



వెళ్ళావు నువ్వు, ఇప్పుడు నీకు కులం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. నేను నీవు అద్దంలో చూసుకుని భవిష్యత్తు రాజకీయాలు చెయ్యాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, జెడ్.పి.టి.సిగా గెలుపొందిన ఇన్నాళ్లకు పలాస తిలక్ కు గుర్తువచ్చింది ఎద్దేవా చేశారు. మా నాయకురాలినీ కించిపరచి మాట్లాడినప్పుడు నీ సంస్కారం ఏమైందని ప్రశ్నించారు. కలింగులను అనగతొక్కడానికి నీ మంత్రి చేయిస్తున్న దాడులు సమయంలో ఎక్కడ ఉన్నావు? రెవిన్యూ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు శాఖల ద్వారా దాడులు చేసినప్పుడు ఎక్కడ ఉన్నావని ప్రశ్నించారు. వ్యాఖ్యలు చూస్తుంటే నీ వ్యక్తిగత స్వార్ధానికి మాట్లాడుతున్నానని ఇక్కడ అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇంకోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే మా సమాధానం అలాగే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, గాలి కృష్ణ, టంకాల రవిశంకర్, మెట్ట వెంకటరమణ, దనుంజేయ తమ్మినేని,పాల్గొన్నారు.

# 6న సర్పంచుల చలో అసెంబ్లీ

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావుల పిలుపుమేరకు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఫిబ్రవరి 6.2.2024 న సర్పంచుల చలో అసెంబ్లీ. గొండు శంకర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14 ,15 ఆర్థిక సంఘం ద్వారా పంపిన 8629కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన నిధులు తిరిగి మా సర్పంచుల ఖాతాల్లో జమ చెయ్యాలని,గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను గ్రామ పంచాయతీల, సర్పంచుల ఆధీనంలోనే పని చేయించాలని,ఉపాధి హామీ నిధు లను చట్ట ప్రకారం గ్రామపంచాయతీలకు ఇచ్చి మా సర్పంచ్ల చేతే ఖర్చు చేయించాలని, గతంలో మాదిరే గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను ఇవ్వాలని, సర్పంచులకు, ఎంపీటీసీ లకు రూ,,15000 వేలు, ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు రూ.30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని,మరియు సర్పంచుల 16 డి మాండ్ల పరిష్కారం కొరకు ఫిబ్రవరి 6వ తేది చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించి అసెంబ్లీని ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.కనుక జిల్లా లోని సర్పంచులందరూ రాజకీయాలకతీతంగా ఫిబ్రవరి 6వ తారీకు ఉదయం 9



గంటలకు విజయవాడ, అమరావతి లోని అసెంబ్లీ దగ్గరికి చేరుకొని కార్యక్రమంలో పాల్గొని అసెంబ్లీని ముట్టడించి హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంక్యాన ఆదినారాయణ పాల్గొన్నారు.

# చేర్పులు, తొలగింపులు జాగ్రత్తగా చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో వెల్లడించిన సీఈఓ ముఖేష్ కుమార్ మీనా

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రోరల్ చేర్పులు, మార్పులు జాగ్రత్తగా పరిశీలించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. శుక్రవారం ఆయన విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి డ్రాఫ్ట్ పబ్లికేషన్ నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారంలు, ఎస్ఎస్ఆర్-2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, 2024-సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల భద్రత, పోలిస్ స్టేషన్లు, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ పబ్లికేషన్ అయిన తర్వాత వివిధ రకాల ఫారాలు అందుతున్నట్లు చెప్పారు. ఫైనల్ పబ్లికేషన్ తర్వాత వచ్చిన ధరఖాస్తులపై మాట్లాడుతూ పరిశీలన జరపకుండా ఏ దరఖాస్తును అప్రూవల్ చేయకూడద న్నారు. చేర్పులు, తొలగింపులు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా పరిశీలించి చేయాలని చెప్పారు. తప్పుడు తొలగింపులు, చేర్పులు పై ఈఆర్వోలు బాధ్యత వహించాలని ఆదేశించారు. తరచు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రోరల్ రోల్స్



ఫైనల్ పబ్లికేషన్ అయిన తర్వాత కూడా వచ్చిన దరఖాస్తులు గూర్చి వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు గూర్చి తెలియజేశారు. ఎన్నికల విధులు నిర్వహణ సిబ్బంది, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, తదితర అంశాలపై కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ ఎం. గణపతిరావు, ఆర్డీఓలు డాక్టర్ యస్. భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, ఉప కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, జడ్పీ సీఈవో వెంకటరామన్, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో శ్రీకాకుళం నగరాభివృద్ధి

## నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియాలి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామని శ్రీకాకుళం నగర కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తమీమ్ అన్సారియా అన్నారు. ఘన చరిత్ర కలిగిన ఈ నగరానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, ఇక్కడి ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు, కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆమె కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడంతో పలు విభాగాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నగరంలో మరింత మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలు, ప్రజా మరుగుదొడ్లు, పట్టణ ప్రణాళిక విభాగం, మున్సిపల్ పార్కులు మెరుగుపరుస్తామని చెప్పారు. ప్రజలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు, నగరపాలక సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. గతంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫతేపూర్ జిల్లా చీఫ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పనిచేసిన అనుభవం శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమెకు స్వాగతం పలికిన వారిలో చీఫ్ ఇంజనీర్ పొగిరి సుగుణాకర రావు, మెప్మా పీడీ కిరణ్ కుమార్, ఉద్యానవన శాఖ ఏడి ప్రసాద్, పబ్లిక్ హెల్త్ డాక్టర్ వెంకటరావు, ఉమామహేశ్వరరావు, శివశంకర్ తదితరులు ఉన్నారు. తమీమ్ అన్సారియా 2015, ఉత్తరప్రదేశ్ కేడర్



కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆమె గతంలో యూపీ పాఠశాల విద్య సహాయ కార్యదర్శిగా, లక్నోలో నేషనల్ హెల్త్ మిషన్ అడిషనల్ మేనేజింగ్ డైరెక్టర్ గా, ఫతేపూర్ జిల్లా చీఫ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పనిచేశారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ తో వివాహం జరిగాక ఆమె శ్రీశైలం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ, తర్వాత అన్నమయ్య జిల్లా జేసీ గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత బదిలీల్లో ఆమె శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమీషనర్ గా నియమితులై బాధ్యతలు చేపట్టారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డులో 'భువిక'



**నరసన్నపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ అష్టలక్ష్మి టెంపుల్ వేదికగా జనవరి 28వ తేదీన శివ పంచాక్షరి నాట్య బృందంచే ప్రదర్శింపబడిన "జయ జయ కూచిపూడి" కార్యక్రమాన్ని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వారు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండలం గొల్లలవలస గ్రామానికి చెందిన నీలం రాజు భువిక ప్రదర్శించిన కూచిపూడి నాట్యానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డు స్థానం లభించిందని భువిక నాట్య గురువు డాక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కుమారి భవిక వారణాసి, షిరిడి, రామేశ్వరం, విజయవాడ, కేరళలో జరిగిన జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పోటీలో పాల్గొని పలు బహుమతులు అందుకుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా భువిక చదువుకున్న నరసన్నపేట పట్టణంలోని సెయింట్ క్లారిటీ పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది భూమిక సాధించిన ఘనత పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిత తల్లిదండ్రులు నీలం రాజు శరత్ కుమార్ కృష్ణకుమారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## తాసిల్దార్ కార్యాలయం

# చెంత త్రాగునీరు వృధా



**నరసన్నపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మంచినీటి కొళాయి నీరు వృధాఅవుతుంది.ఇది గత కొంతకాలంగా జరుగుతూనే ఉంది. అధికారులు స్పందించి త్రాగునీటి వృధా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# డోకులపాడులో పల్లె పల్లెకు తెలుగుదేశం



**పలాస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు గ్రామం లో సభను ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డీ పాలనలో జరుగుతున్న అఘాయిత్యాలు, దోపిడీ, ద్వౌర్జన్యాలపై ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు మండల ముఖ్య నాయకులు పోతనపల్లి సాంభమూర్తి దాసారి జేజేరావు ఎ ఉమామహేశ్వరరావు సింగుపల్లి బాలక్రిష్ణ రెల్ల దానయ్య తామాడ ప్రదీప్ మదనాల సింహచలం మద్దు నారాయణ దువ్వడ అప్పారావు అంబటి రామక్రిష్ణ నెయ్యల సూరి మోరిపింటి నారాయణ రాపాక శాంతమూర్తి .కుంది దుర్గారావు స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు

# ధరఖాస్తులకు ఆహ్వానం

## : ప్రిన్సిపల్ మార్పు జ్యోతి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మార్పు జ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె పత్రికా సమావేశం నిర్వహించారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ-70, ఎస్టీ-5, బీసీ-4, ఓసీ-1, ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి బైపిసి-40,



ఎంపీసీ-40 సీట్లు భర్తీ చేయనున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 23 నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.మూడు,నాలుగు తరగతులను గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి, వార్షిక ఆదాయం లక్ష లోపు ఉండి,సొంత జిల్లా వారు అర్హుల న్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంటర్మీడి యట్లో ప్రవేశాలకు ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ నాటికి 17 సంవత్సరాలు దాటని విద్యార్థులు అర్హులన్నారు. కళాశాలలో విశాలమైన గ్రౌండ్, చక్కటి వాతావరణం ఉన్నాయని తెలిపారు. పేరెంట్స్ కోసం వెయిటింగ్ హాల్, విద్యార్థుల కోసం లైబ్రరీ, ప్రకృతి వాతావరణంలో చదువు వల్ల పిల్లలు మానసిక ఉత్సాహం కలిగి బాగా చదువుతారని ఆమె వివరించారు.

# నాయి బ్రాహ్మణ, కళాకారుల సంక్షేమ భవన నిర్మాణాలకు శంఖుస్థాపన

## - ఉమ్మడి ప్రయోజనాలకు, సంఘటిత అభివృద్ధికి ప్రోత్సాహము

## - యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** యూనియన్ల సంక్షేమానికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని, సంఘ సభ్యులందరి అభివృద్ధికి, సంఘాల సంక్షేమానికి మంచి చేయాలని ఉద్దేశంతో సంక్షేమ భవనాలను నిర్మిస్తున్నామని సభ్యులందరూ సంఘటితంగా వీటిని ఉపయోగించుకుని కలిసిమెలిసి ఉండాలని, మీ అందరికీ సంక్షేమానందించిన ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య కోరారు. నరసన్నపేట పట్టణంలో శుక్రవారం సత్యవరం జంక్షన్ వద్ద పైడితల్లి అమ్మవారి రోడ్డులో నాయి బ్రాహ్మణ మరియు కళాకారుల సంక్షేమ సంఘ యూనియన్ భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. యూనియన్లు సమావేశాలు నిర్వహించుకో వడానికి, సేవా కార్యక్రమాల నిర్వహణకు కనీసం గూడు లేకుండా ఉన్నామని... స్థలం కేటాయించాలని కోరిన మేరకు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. అందరి మేలు కోరే ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని యూనియన్ ప్రతినిధులను అయిన కోరారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం, మరియు కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మా యూనియన్ భవనానికి స్థలం కేటాయించిన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని, దాసన్న ను అండగా నిలుస్తున్నామని హామీ ఇచ్చారు. యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. దుశ్శాలువలు..



నుదుటన కుంకుమ తిలకాలు, కర్పూర హారతులతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు వైఎస్ ఎంపీపీ పాగోటి రాజారావు సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ , బురెల్ల శంకర్,పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, వార్డు సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు, సీర లక్ష్మీనారాయణ, తమడాన బాలకృష్ణ, అందవరపు పాపారావు , పసుపురెడ్డి సూరిబాబు, ఎంపీటీసీ డేవిడ్, కనపల అరవింద్ పంచాయతీ ఈవో సవర చిన్నారావు నాయి బ్రాహ్మణ సంఘ యూనియన్ అధ్యక్షుడు దంతుకుర్తి ఉమామహేశ్వరరావు, బుర్ర కథ వెంకటరమణ , ఆయా యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరణ హామీ ఏమైంది?

**నరసన్నపేట/పోలాకి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వచ్చిన వారం రోజులలో పాత పెన్షన్ పునరుద్ధరిస్తామన్న హామీ ఏమైందని ప్రభుత్వాన్ని సీపీఎస్ ఉద్యోగుల సంఘ జిల్లా ఆర్థిక కార్యదర్శి బాడాన రాజు ప్రశ్నించారు. సీపీఎస్ కి వ్యతిరేకంగా ఫిబ్రవరి 4 న విశాఖపట్నం లో జరుగు సాగర సంగ్రామ దీక్ష గోడ పత్రికను మండలంలో వివిధ పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాడాన రాజు మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేయమని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాడుతూ ఉంటే అంత కంటే ప్రమాదకరమైన జి.పి.ఎస్ విధానం తెచ్చి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. పాత పెన్షన్ పునరుద్ధరణ తప్ప వేరే ప్రత్యామ్నాయం అంగీకరించే ప్రసక్తి లేదని రాజు ఉద్ఘాటించారు. యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఉమా భాస్కర రావు మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరించే వారికే ఓటు వేస్తామని అన్నారు. హామీ ఇవ్వని రాష్ట్రాలలో సీపీఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించారని ఆయన గుర్తు చేశారు. సీనియర్ నాయకులు ఎమ్. శ్యామల రావు మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు అలుపెరుగని పోరాటాలు చేస్తామని, మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



సీపీఎస్, జి.పి.ఎస్ లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలోయూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఈ ఉమా భాస్కరరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు మూల శ్యామల రావు, ఆర్. శ్రీనివాసరావు,సునీల్ గౌతమ్,శ్రీనివాసరావు, రామ్ శంకర్, పైల వెంకట రావు, ఎమ్. నరేష్, నిర్మల, జల్లు లక్ష్మి, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

# బాబోయ్ గ్రామ సింహాలు పిక్కల పీకుతున్నాయి

## బెంబేలుతున్న పట్టణవాసులు



**నరసన్నపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వీధి కుక్కల అలజడి ఎక్కువగా ఉంది. వీధుల వెంబడి సంచరిస్తూ రాకపోకలు సాగించే వారిపై దాడులు చేస్తున్నాయి. ఒంటరిగా వెళుతున్న ప్రయాణికులు చిన్నారులపై విరుచుకుపడిన సంఘటనలు కనిపిస్తున్నాయి. రాత్రి సమయాలలో వీటి తాకిడి అధికంగా ఉందని నడిచి వెళ్లే పాదచారులపై దాడి చేసి పిక్కలు పీకుతున్నాయనివాపోతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెంబడించే ఘటనలు పల్లిపేట జంక్షన్, పురుషోత్తం నగర్ కాలనీ ప్రాంతాల్లో అధికంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. సంతపేట, బజారు, కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలు, కొత్త వీధి, గాంధీ నగర్ ప్రాంతాలలో వీధి కుక్కలు బెడద అధికంగా ఉందని పట్టణవాసులు వాపోతున్నారు. గతంలో గ్రామపంచాయతీ వారు వీధి కుక్కల నివారణకు చర్యలు చేపట్టే వారిని, ప్రస్తుతం వీటి సంతతి పెరుగుదలతో పట్టణ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలనివిజ్ఞప్తి చేస్తున్నారు.

# మన టిడిపి అప్లికేషన్ అందరూ వాడాలి : గౌతు శిరీష



**పలాస, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మన టిడిపి సోషల్ మీడియా యాప్ లో 100000 పాయింట్లు సాధించిన వజ్రపుకొత్తూరు మండలం వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన కత్తుర్తి శేషగిరి రావు, మందస మండలం, డిమిరియా గ్రామానికి చెందిన ముంజేటి చంద్రశేఖర్ రావుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గౌతు శిరీష ప్రోత్సాహకం క్రింద టిడిపి క్లిస్టర్ సైకిల్ నమూనాలు అందజేశారు, అందరూ తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు సమాచారం కొరకు అప్లికేషన్ వాడాలి అని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో విఠల్, దుర్యోధన,లక్ష్మణ కుమార్, పాపారావు, మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి చలో విజయవాడ

### బొబ్బిలి సిహెచ్ సి వైద్యులు సంతోష్ కుమారికి వినతి పత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

**బొబ్బిలి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ ను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని ఆశావర్కర్లు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం మాట్లాడుతూ ఇతర సౌకర్యాలు కల్పించాలని ఫిబ్రవరి 8 చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ జి ల్లా అధ్యక్షులు లంక శాంతమ్మ తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్, అమలు చేయాలని సంబంధం లేని పనులు చేయించరాదని, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వా లని తెలిపారు .10 లక్షలు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి ఏ కారణంతో మరణించిన మట్టి ఖర్చులు ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి 62 సంవత్సరాల రిటైర్మెంట్ జీఓని వర్తింపజేయాలి తదితర డిమాండ్స్ తో చలో విజ యవాడ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి మా సమస్యలు పరిష్కరిం చాలని కోరారు లేని పక్షంలో సమ్మె చేయడానికి సైతం వెనకాడమని ప్రభుత్వాన్ని వ్యచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అనంతరం బొబ్బిలి సిహెచ్ సి వైద్యులు సంతోషి కుమారి కి వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు శంకర్రావు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం సి.సి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం కృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం,సి,సి,రోడ్లు బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మంచి చేయాలన్న సదుద్దేశంతో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలను, క్రిమి సంహారక మందులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే పంటకు అవసరమైన మందులను పంట కోత అనంతరం గిట్టుబాటు ధరను కల్పిస్తూ ధాన్య సేకరణను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారానే చేపట్టిందన్నారు. ఒకప్పుడు రైతులు తమకు విత్తనకాయలు కావాలి అంటే రోజుల తరబడి మండల కేంద్రాల వద్ద నిరీక్షించే పరిస్థితి ఉండేదని,వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటికి స్వస్తి పలికామన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమము మరియు అభివృద్ధి కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డి చేపట్టి దేశం మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దారన్నారు.రైతు అభివృద్ధే తమ ధ్యేయంగా కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి కి రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర



మంలో ఎంపీపీ లక్ష్మీ వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, సర్పంచ్ గంట సింహాచలం, ఎంపిడిఓ పి. రవికుమార్, పంచాయతీ రాజ్ డిఇ అప్పారావు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

### వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో ఎమ్మెల్యే శంబంగి, ఎంపీ బెల్లాన

**రామభద్రపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ,ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రామభద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటునిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు విడతలుగా మహిళా డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. మరో రెండు నెలల్లో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలని అక్క చెల్లెమ్మలను కోరారు. అనంతరం ఆయన చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



చొక్కాపు లక్ష్మణరావు,జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీలు బెల్లాన ప్రసాద్,పెంకి శేఖర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్యుమ్ నాయుడు,మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం,మండల యువత అధ్యక్షుడు పత్తి గుల్ల ఏకనాధ్, పిఎసిఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్,వైసీపీ నాయకులు డర్రు పైడిరాజు,పతివాడ చంద్రశేఖర్,తాసిల్దార్ ఆకుల సులోషన రాణి వెలుగు ఏపీ డి సావిత్రి ఏ పీ ఎం రత్న కుమార్ సిసి లు బాలకృష్ణ ఈశ్వరా వు డోక్రా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బి

### నూతన మున్సిపల్ కమిషనర్ కలిసిన ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్ రామలక్ష్మి శుక్రవారం ఎంపిడిఓ రవికుమార్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ కోట తహసీల్దార్‌గా ప్రసాద్ రావు



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల తహసల్దార్ గా డి ఎం జి ఎం ప్రసాద్ రావు భాధ్యతలు చేపట్టారు ఎన్నికల సందర్బంగా జరిగిన బదిలీలలో భాగంగా బొండపల్లి నుంచి ఇక్కడికి వచ్చినట్లు అయన తెలిపారు ఎన్నికలు సక్రమంగా జరిపించే విదంగా సక్రమంగా జరిపించేందుకు కృషి చేస్థానని అందరి సహకారం తో వున్నత అధికారులు ఆదేశాల ప్రకారం ముందుకు వెళతాను అని ప్రజలకి అందుబాటులో ఉంటానమీ తెలిపారు.

సూర్య 17 విజయనగరం

### బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్‌ను అభినందనలు తెలియజేసిన ఏపిటిఎఫ్



**బొబ్బిలి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** కొత్తగా వచ్చిన మునిసిపల్ కమిషనర్ ని శుక్రవారం ఏపిటిఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ పి. రామలక్ష్మి ని ఛాంబర్లో ఏపిటి ఎఫ్ నాయకులు జె సి రాజు, బంకురు జోగినా యుడు, దోకుల రాములు కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయ నిర్మాణానికి ప్రాధాన్యత నిచ్చి బొబ్బిలిని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ను కోరామని తెలిపారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక జగన్మోహన్ రెడ్డి

### నూతన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం జగన్నాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థల ద్వారా గతంలో ఎన్నడూ లేనివిధంగా జగనన్న ప్రభుత్వం ప్రచారంజక పాలన చేస్తున్నదన్నారు. కులం మతం వర్గం అన్న బేధం లేకుండా కేవలం అర్హతే ప్రామా ణికంగా తీసుకొని సంక్షేమ కార్యక్రమాలను అమలుపరచడం జరుగుతున్న దన్నారు. గత 30 సంవత్సరాలలో జరిగనటువంటి అభివృద్ధిని కేవలం నాలుగు న్నర సంవత్సరాల కాలంలో జగనన్న అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించార న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయు డు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణా రావు, సర్పంచ్



బొద్దల పద్మ, సత్యనారాయణ, ఎంపిడిఓ పి. రవికుమార్, పంచాయతీ రాజ్ డిఇ అప్పారావు, వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాడంగి మండలం తహసీల్దార్‌గా రాజారావు

**బాడంగి, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** బాడంగి మండలం నూతన తహసీల్దార్ గా ఎన్ రాజారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు గతంలో రామభద్రపురం మండల తహసీల్దార్ గా పనిచేసి బదిలీపై బాడంగి మండలం లకు వచ్చారు బాడంగి లో తహసీల్దార్ గా పనిచేసిన అజూ రఫీ జాన్ అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా బాడంగి మండలం తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్ రాజారావు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని ప్రజలు నా దృష్టిలోకి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేటట్లు నాకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.



సూర్య 17 పార్వతీపురం

### వ్యాదులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రత ముఖ్యం



**వీరఘట్టం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మని జిల్లా మలేరియా అధికారి(డిఎంఒ) డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. మండలంలో కత్తులకవిటి, రేగులపాడు గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న వాడుకలో లేని నీటిని,ఉపయోగంలో లేని,పాడైపోయిన వస్తువుల్లో నీటి నిల్వలను గుర్తించి తొలగింప జేశారు. అలా నీరు నిల్వ ఉండడం వల్ల అందులో దోమలు ఉత్పత్తి అవుతాయని తద్వారా మలేరియా,డెంగ్యూ మొదలగు జ్వరాలు, వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతాయని అక్కడ ప్రజలకు చూపిస్తూ వివరించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇళ్ళ పరిసరాల్లో ఉన్న రుబ్బురోళ్లు,కుండీలు, డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి చిప్పలు, పాడైన ప్లాస్టిక్ వస్తువులు, ఫ్రిజ్ ల వెనుక భాగంలో ఉన్న బాక్సులు మొదలగు వాటిలో ఎక్కువ రోజులునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి అవుతాయన్నారు. డ్రైడే కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం డిఎంఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్పెషల్ ఆఫీసర్ గా సందర్శించి విద్యార్థుల ప్రగతి నివేదికలు, ఆరోగ్యానికి సంబందించి రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థుల్లో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి ఎవరినైనా రిఫర్ చేశారా తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్దులకు నిర్దేశించిన విధంగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని,కిశోర బాలికల్లో రక్త హీనత గుర్తిస్తే హీమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులతో డాక్టర్ జగన్ మోహన రావు మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాదులు,రక్త హీనత, పరిశుభ్రత అంశాలపై వారకి ఆరోగ్య అవగాహన కల్పించారు. జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి,సత్వరమే చికిత్స అందజేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఒ సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పి.సుధారాణి,ఎంటిఎస్ భువనేశ్వర్, వైద్య సిబ్బంది మాధురి, కళావతి, పల్లవి, తిరుమల రావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషను ఆదేశాలు

**పార్వతీపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** కొత్తగా అందజేసిన హేండ్ బుక్ లో గల నియమాలు ఖచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటు చేర్పులు, తొలగింపులు, ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రక్రియ, పత్రికలలో వచ్చిన వార్తలపై తీసుకున్నచర్యలు, పోలింగు కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు, ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లు భద్రపరచే స్ట్రాంగ్ రూం, ఎన్నికల నిర్వహణకు కావవలసిన సిబ్బంది వివరాలు, సిబ్బందికి శిక్షణ తరగతులు, రూట్ మ్యాపులు, కౌంటింగు సెంటర్లు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, కె.ఆర్.సి.సి. డిప్యూటీ కలెక్టరు కేశవనాయుడు పాల్గొన్నారు.

## వైస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు



**పాలకొండ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని శ్రీ కోటదుర్గ సచివాలయం సమీపంలో పాలకొండ నగర పంచాయతీ కి సంబంధించి వైస్సార్ ఆసరా 4వ విడత సంబరాల కార్యక్రమంలో శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకొండ నగర పంచాయతీ కు సంబంధించి నాలుగో విడతలో భాగంగా వైఎస్సార్ ఆసరా 563 స్వయం శక్తి సంఘాలకు 4 కోట్ల 46 లక్షలు.మొత్తం పాలకొండ నగర పంచాయతీ కు సంబంధించిన నాలుగు విడతలుగా 563 స్వయం శక్తి సంఘాలకు సుమారుగా 17 కోట్ల84 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు మహిళలకు పెద్దపేట వేసారని అన్నారు.పాదయాత్ర లో స్వయం శక్తి సంఘాల మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాట తప్పకుండా రుణమాఫీ చేశారు అని అన్నారు. అదే అభిమానంతో మరల సీఎం గా జగన్మోహన్ రెడ్డి గారిని ఎన్నిక చేసుకోవడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సర్వేశ్వరరావు పట్టణ వైసిపి అధ్యక్షులు వెలమల మన్మధరావు నగర పంచాయతీ వైస్ చైర్మన్ హనుమంతరావు పళ్ళ ప్రతాప్ కౌన్సిలర్స్ కిలారి మోహన్ అయ్యప్ప శంకర్ కడగాల రమణ నీలాపు శ్రీనివాసరావు పాపినాయుడు పాల్గొన్నారు.

### మండల ప్రజలకు తాగునీరు అందించండి వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్



**సాలూరు, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** సాలూరు మండల 29 పంచాయతీలలో ప్రజలకు తాగునీరు అందించాలని వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ తెలిపారు ఇంచార్జ్ ఎంపీడీవో పార్వతి అధ్యక్షు తన శుక్రవారం ఉదయం మండల సమైక్య కార్యాలయంలో జల జీవన మిషన్ గ్రామ సంఘం కమ్యూనిటీ కాంట్రాక్ట్ వ్యవస్థ పనులు అమలు నిర్వహణ శిక్షణ కార్యక్రమం జరిగింది ఆర్డబ్ల్యూఎస్ డి ఈ అప్పలనాయుడు మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో తాగునీరు బోర్వెల్స్ రక్షిత మంచినీటి పథకాలు ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు పంచాయతీ పరిధిలో బోర్వెల్స్ రక్షిత మంచినీటి పథకాలు మరమ్మతులకు గురైతే గ్రామ కార్యదర్శులు ఆఫీసుకు తెలియజేస్తే వెంటనే సిబ్బందిని పంపించి తాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశానికి ఎంపీడీవో ఫణీంద్ర కుమార్ వెలుగు ఏపిఎం సింహాచలం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గౌస్ వైస్ ఎంపీపీ సురేష్ గ్రామ కార్యదర్శులు వెలుగు సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు

### బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ఫణీంద్ర కుమార్



**సాలూరు, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** సాలూరు మండల అభివృద్ధి అధికారిగా కె పనేంద్ర కుమార్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది పూల మొక్కతో అభినందనలు తెలిపారు అనంతరము విలేకరుల తో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సహాయ సహకారముతో మండల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రజా సంక్షేమ పథకాలు అర్హులు అంతమందికి అందే విధంగా చూస్తామని అన్నారు 2018 కోటబొమ్మలి ఎంపీడీవో గా ఉద్యోగంలోనికి చేరడం జరిగిందని అన్నారు సాలూరు మండల అభివృద్ధి అధికారిగా శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఫణీంద్ర తెలిపారు.

## గుడ్ మార్నింగ్ పాలకొండ



**పాలకొండ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ, పాలకొండ పట్టణ పార్టీ అధ్యక్షులు గంట సంతో ష్ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ పాలకొండ కార్యక్రమం నిర్వహించారు. పాలకొండ టౌన్ లో కోట దుర్గ అమ్మవారి గుడి బ్యాక్ సైడ్ మొదలుకొని 15,16,17,18,19 వార్డుల్లో కస్పా వీధి సెంటర్ వరకు ప్రజల కష్టసుఖాలను అడి గి తెలుసుకున్నా నిమ్మక జయక్రిష్ణ. ముఖ్యంగా ప్రజల వద్ద నుంచి త్రాగునీరు సమ స్య ఎక్కువగా ఉందనే అదేవిధంగా అర్హత ఉన్నా కూడా పెన్షన్లు రావట్లేదని రేషన్ కార్డు సమస్య లు మొదలగునవి జయక్రిష్ణ కి ప్రజలు తెలియజేశారు. వాటన్నిటినీ త్వరలోనే మనందరి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తానని పూర్తిస్థా యి భరోసాని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనా యుడు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెన్నపు శ్రీను, మాజీ కోఆప్షన్ సభ్యులు సుంకరి అనిల్ దత్, టౌన్ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి



**పాలకొండ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పాలకొండ, మరియు సీతం పేట శాఖా గ్రంథాలయం. ప్రభుత్వ ఉద్యోగాలు కోసం చదువతున్న యవతి, యువకుల కో సం పుస్తకాలు గ్రూప్ లకు సంబందించిన, సచివాలయం, స్టాఫ్ సెలక్షన్ కమి ష న్ కాని స్టేబుల్, అర్థమేటిక్ ఇంగ్లీష్ మరియు తెలుగు భాష లలో వున్న పుస్తకాలు కేంద్ర గ్రంథాలయం వారు ఇవ్వడం జరి గింది. ఈ పుస్తకాలను చదివి సద్విని యోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని గ్రం థాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు తెలిపారు.

# అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషి చేస్తాను

**- నగరపాలక కమిషనర్ ఎం ఎం నాయుడు**

విజయనగరం టౌన్ ఫిబ్రవరి 2 మేజర్‌న్యూస్:అందరి సహకారంతో నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.మల్లయ్య నాయుడు అన్నారు. ఈరోజు ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురోహితుల చేత వేదాశీర్వచనాలను పొందారు. అనంతరం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, నగరపాలక సంస్థ సిబ్బంది సమన్వయంతో నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గతంలో ఇక్కడ సేవలందించిన అనుభవంతో మరింత మెరుగైన పాలనను అందిస్తానన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ విజయలక్ష్మి సలహా సూచనలతో నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. అలాగే సచివాలయాల పనితీరును మరింతగా మెరుగుపరిచి ప్రజలకు సులభతరమైన సేవలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి తదనుగుణంగా కార్యాచరణ రూపొందించి మెరుగైన పారిశుద్ధ్య విధానం అమలయ్యే విధంగా చూస్తానన్నారు. ప్రజా ప్రతినిధుల ఆకాంక్షలకు అనుగుణంగా అనుసరణీయమైన సేవలను అందించేందుకు సంసిద్ధంగా ఉన్నానన్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు



## బహిరంగ ధూమపానం మరియు స్కూల్స్/కాలేజ్లకు దగ్గర పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కఠిన చర్యలు

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక,**

విజయనగరం క్రైమ్ ఫిబ్రవరి 2(మేజర్ న్యూస్):రాష్ట్ర ప్రజారోగ్యశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం మార్గ నిర్దేశంలో సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులచట్టం(సి.ఓ.టి.పి.ఏ) అమలు చేసేందుకు పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు ఒక్క రోజు సమగ్రశిక్షణ కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 2న సంబంద్ హెల్త్ ఫౌండేషన్ (ఎన్.జి.ఓ) ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ - బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం, ఆరోగ్యానికి హానికలిగించే పొగాకు ఉత్పత్తులను వినియోగంను ప్రభుత్వం నిషేదించినప్పటికి వాటిని నియంత్రించుటలో నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నామన్నారు. ఇకపై కాప్టా చట్టంను అమలు చేసి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపైనా,స్కూల్స్/కాలేజ్కు 100 అడుగుల విస్తీర్ణంలో పొగాకు ఉత్పత్తులును విక్రయించినా, మైనర్లుకు పొగాకు ఉత్పత్తులనువిక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలను పొగాకు వ్యసనపరులుగా మారకుండా చర్యలుచేపట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు. సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులు చట్టం (కాప్టా)ను ఇకపైసమర్ధవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై జరిమానాలువిధిస్తామన్నారు. శిక్షణకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ ఎం. దీపిక పొగాకు ఉత్పత్తులకువ్యతిరేకంగా పోరాడుతామని, కాప్టా చట్టంను కఠినంగా అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా ప్రజలకుకాప్టా చట్టం పట్ల, పొగాకు ఉత్పత్తులు వలన కలిగే అనర్ధలను ప్రజలకు వివరించేందుకు, అవగాహన కల్పించేందుకుప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లును జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆవిష్కరించారు.విశాఖపట్నం మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డా. కార్తీక్ చంద్ర పల్లం మాట్లాడుతూ- పొగాకు ఉత్పత్తులను వినియోగం వలనే 90శాతం ప్రజల్లో నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లు వస్తున్నాయన్నారు.క్యాన్సరు బారిన పడకుండా ప్రజలను కాపాడుటలో వైద్యులు చేస్తున్న సమిష్టి కృషి కంటే పొగాకు ఉత్పత్తులనువినియోగాన్ని నియంత్రించుటలో పోలీసులు చేపట్టే చర్యలు సత్ఫలితాలిస్తాయన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు 250మంది, దేశంలో 5,500మంది పొగాకు ఉత్పత్తుల వినియోగానికి అలవాటుపడి, దురదృష్టవసాత్తు బానిసలుగామారుతున్నారన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ - గ్లోబల్ యూత్ టొబాకో సర్వే 13-14 సం.ల వయస్సు వారిలో 33.6 శాతం మంది పొగాకు వినియోగిస్తున్నట్లుగా గుర్తించాయన్నారు. విద్యాలయాలనుపొగాకు రహితంగా తీర్చిదిద్దేందుకు విద్యాలయాల్లో పొగాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఈ సమగ్ర శిక్షణలో కాప్టా చట్టం పట్ల అవగాహన కల్పించి, కాప్టా చట్టం ఉల్లంఘించిన వారిపై చర్యలుఏవిధంగా చేపట్టాలన్న విషయాలు పట్ల సంబంద్ హెల్త్ ఫౌండేషను ప్రాజెక్టు అధికారి ప్రమోద్ కుమార్ అవగాహనకల్పించి, ఆయా నేరాలకు అపరాధ రుసుం ఏవిధంగా విధించవచ్చునన్న విషయంపై శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, డిసిఆర్బి సిఐ జె.మురళి, సంబంధ్ హెల్త్ ఫౌండేషనుప్రాజెక్టు ఆఫీసరు ప్రమోద్ కుమార్, మెడికవర్ అంకాలజిస్టు డా. కార్తీక్ చంద్ర పల్లం, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిడా. ఎస్.భాస్కరరావు, ఎన్.టి.సి.పి. స్టేట్ కౌన్సిలర్ డా. సౌజన్య లక్ష్మి, మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసరు కామేశ్వరరావు, సంబంద్ డిప్యూటీమేనేజరు శివకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలో పోలీసఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## నిర్వాహిసితులకు పరిహారం, ప్యాకేజీ ఇచ్చే వరకూ ఎటువంటి పనులు చేపట్టవద్దు



నక్కపల్లి(మేజర్ న్యూస్)వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటు లో భాగంగా నక్కపల్లి మండలం లో ప్రభుత్వం సేకరించిన భూములు కోల్పోయిన రైతులకు,కూలీలకు, మత్స్యకారులకు పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ ఇవ్వకుండానే అమలాపురం పంచాయతీ పాటిమీద గ్రామం,చందనాడ రెవెన్యూ పరిధిలోని భూములలో స్టార్టప్ ఏరియా సరిహద్దులు ఏర్పాటు చేయడానికి ఏపిఐఐసి అధికారులు జేసిబితో తవ్వుతుండగా విషయం తెలుసుకున్న రైతులు అక్కడకు వెళ్లి జేసిబీకి అడ్డుగా నిలబడి పనులు నిలుపుదల చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఏపిఐఐసి అధికారులు కు రైతులకు పెద్ద ఎత్తున వాదోపవాదాలు జరిగాయి.ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఏపిఐఐసి అధికారులతో మాట్లాడుతూ పరిశ్రమ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం ఎంత అవసరమో, తరతరాలుగా ఈ భూములను నమ్ముకుని జీవిస్తున్న రైతులను ఆదుకోవడం కూడా అంతే అవసరమని,రైతుల సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలని, ఇళ్ళు కోల్పోతున్న వారు కి నష్టపరిహారం, ఇక్కడ నిర్వాశితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని తెలిపారు. అప్పటి వరకు అధికారులు భూములలో సరిహద్దులు నిర్వహించడం ఎంత వరకు సమంజసం కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు, గ్రామ సర్పంచ్ శంకర్రావు,బి.నాగేశ్వరరావు, అప్పారావు, చిన్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రైతులకు పగటిపూట కరెంట్ ఇవ్వాలి



నక్కపల్లి:(మేజర్ న్యూస్) రైతులకు పగటి పూట 9 గంటలు కరెంటు ఇవ్వాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపమాక విద్యుత్తు సబ్ స్టేషన్ ఏఈ ను కలిసి వినతి పత్రం అందజేశారు.శుక్రవారం మండలంలోని డిఎల్ పురం, వేంపాడు, గునిపూడి గ్రామాల రైతులకు 9 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయాలని అన్నారు. రాత్రిపూట కరెంటు సరఫరా చేయడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని వీసం కోరారు.ఈ కార్యక్రమంలో నెల్లిపూడి సర్పంచ్ సురేష్ రాజు,మాజీ సర్పంచ్ గింజాల రాంబాబు ,సురేష్ రాజు,తాతరాజు పలువురు రైతులు పాల్గొన్నారు

## ఎంపిడివోగా సూర్యనారాయణ భాద్యతలు స్వీకరణ



గరుగుబిల్లి, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పైల సూర్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేప థ్యంలో జిల్లాకు చెందిన ఎంపీడీవోలకు ఇతర జిల్లాలకు బదిలీలు చేసిన నేపథ్యంలో ఇంతవరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఉన్న జి పైడితల్లి శ్రీకాకుళం జిల్లాకు కేటాయించారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా కవిటి మండల పరిషత్ అభివృద్ధి గా పని చేస్తున్న సూర్యనా రాయణ ను గరుగుబిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఇంచా ర్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వున్న నాలి అర్జున రావు నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా నూతన ఎంపీడీవోకు కార్యా లయ సిబ్బంది రవిరామ్ ప్రసాద్, ఎన్ కులశేఖర్, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, రామిశెట్టి నిర్మల, తోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురిమినాయుడు, బంటు అప్పారావు, సూరు శ్రీనివా సరావు, అడ్డూరి లలిత కుమారి, తదితరులు అభినం దనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ సూర్య నారాయణ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం చేపడు తున్న కులగనన కార్య క్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.ఆరోగ్య శ్రీకార్డులు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించడం జరుగుతుందన్నారు.

## పశుసంవర్ధక శాఖ డివిజన్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు



**విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పశువైద్యంలో ఉత్తమ సేవలందించినందుకు గాను విజయనగరంలోని పశుసంవర్ధక శాఖ డివిజన్‌కుగణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. విజయవాడలో ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలో పశు వైద్య రంగంలో విశేష సేవలందించిన అధికారులు, ఇతరులకు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందించే కార్యక్రమం నిర్వహించారు. యీ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి డా.సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా యీ అవార్డును పశుసంవర్ధక శాఖ విజయనగరం డివిజన్ డిప్యూటీ డైరక్టర్ ఏ.వి.రమణ అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని కూడా అందజేశారు. ఆ శాఖ డైరక్టర్ అమరేందర్ కూడా యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డు అందుకున్న డి.డి. ఏ.వి.రమణను ఆశాఖ అధికారులు అభినందించారు.

## చండీగడ్ మేయర్ ఎన్నికలో అపహాస్యంపాలైన ప్రజాస్వామ్యం




**ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్**

విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి2(మేజర్ న్యూస్):చండీగడ్ మేయర్ ఎన్నికలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఛండిగడ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకొన్నాయని, మేయర్ గా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఎన్నిక కావడం లాంఛనమే అయినప్పటికీ కుట్ర పూరితంగా మేయర్ ఎన్నికను రెండు సార్లు వాయిదా వేయించి చివరికి బీజేపీ అభ్యర్థిని మేయర్ గా ప్రిసైడింగ్ అధికారి ప్రకటించటం ప్రజాస్వామ్యాన్ని కాల రాయడమేనని అన్నారు. బీజేపీ కి ప్రజాస్వామ్యం పట్ల గానీ, రాజ్యాంగం పట్ల గానీ ఎటువంటి గౌరవం లేదని మరోసారి నిరూపితమయిందని, మున్సిపల్ మేయర్ ఎన్నికలోనే ఇలా వ్యవహరిస్తే రానున్న సార్వత్రిక ఎన్నికలు ఎలా వుంటాయోనని ఆందోళన వ్యక్తం చేసారు. దేశంలో విపక్షం అనేదే వుండకూడదన్నది బీజేపీ ఆలోచన అని అందుకే విపక్షాలకు చెందిన మంత్రులను జైలుకు పంపించడం, ముఖ్యమంత్రులను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ఈ.డి. ద్వారా నోటీసు లు పంపిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు దేశమంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమయ్యిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ టి. అనిల్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, యూత్ కన్వీనర్ టీవీ నర్సింహులు, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రా నికి చంద్రబాబు పాలన అవసరం

**టీడీపీ విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతి రాజు.**



విజయనగరం టౌన్ ఫిబ్రవరి 2,మేజర్‌న్యూస్:బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయనగరం పట్టణం 41వ డివిజన్ మరియు 32 వ డివిజన్ లలో కంటోన్మెంట్ అంబేద్కర్ కోలనీ, రెల్లి వీధి, బజార్ వీధి, చాకలి వీధి, ఎస్సి కోలనీ, ముత్యాలమ్మ చెరువు గట్టు, యాత వీధి, గణేష్ కోలనీ మొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ దేశంలో మొదటిసారి సంక్షేమ పాలన అందించింది తెలుగుదేశం ప్రభుత్వం అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు.తర్వాత నారా చంద్రబాబు నాయుడు సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో తీసుకువెళ్లారన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయించి వారు స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించారన్నారు.యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని అన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి కనీసం ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని స్థితికి తీసుకువచ్చిందని, ఇప్పుడు రాష్ట్రానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారూ బాబు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషి చేస్తా



**నూతన నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు.**

విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 2(మేజర్ న్యూస్):అందరి సహకారంతో నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.మల్లయ్య నాయుడు అన్నారు. ఈరోజు ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురోహితుల చేత వేదాశీర్వచనాలను పొందారు. అనంతరం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, నగరపాలక సంస్థ సిబ్బంది సమన్వయంతో నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గతంలో ఇక్కడ సేవలందించిన అనుభవంతో మరింత మెరుగైన పాలనను అందిస్తానన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ విజయలక్ష్మి సలహా సూచనలతో నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. అలాగే సచివాలయాల పనితీరును మరింతగా మెరుగుపరిచి ప్రజలకు సులభతరమైన సేవలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి తదనుగుణంగా కార్యాచరణ రూపొందించి మెరుగైన పారిశుద్ధ్య విధానం అమలయ్యే విధంగా చూస్తానన్నారు. ప్రజా ప్రతినిధుల ఆకాంక్షలకు అనుగుణంగా అనుసరణీయమైన సేవలను అందించేందుకు సంసిద్ధంగా ఉన్నానన్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## 3, 4 తేదీల్లో మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటన

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 02 :(మేజర్ న్యూస్):రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ ఫిబ్రవరి 3, 4 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. వై.ఎస్.ఆర్.ఆసరా 4వ విడత సంబరాల్లో పాల్గొనడంతోపాటు చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.3న మంత్రి ఉదయం 10 గంటలకు గరివిడి ఫుట్ బాల్ మైదానంలో వై.ఎస్.ఆర్.ఆసరా సంబరాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.15 గంటలకు గెడ్డపువలసలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 4.00 గంటలకు కొండదాడిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రానికి విజయనగరంలోని తన నివాసానికి చేరుకుంటారు4న ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మెరకముడిదాం మండలం గర్భాంలో జరిగే వై.ఎస్.ఆర్.సంబరాలు కార్యక్రమంలో పాల్గొంటారు. 2.30 గంటలకు చీపురుపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3.15 గంటలకు పేరిపిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు బయలుదేరి విశాఖ మీదుగా రాత్రికి విజయవాడ చేరుకుంటారు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత

**వాలంటీర్‌ను అభినందించి నసర్పంచ్ భాగ్యలక్ష్మి**




గరుగుబిల్లి, ఫిబ్రవరి2, మేజర్ న్యూస్: అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వ్యక్తికి వాలంటీరు శుక్రవారం ఉదయం వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. మండల పరిధి లోని గిజబ గ్రామానికి చెందిన కలిపిండి అప్పిశెట్టి అనారోగ్యం కారణం గా విశాఖపట్నం లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామ పంచా యతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల శంకరరావులు పింఛన్ అంద జేసేందుకు చర్యలు చేపట్టా రు.ఈమేరకు వాలంటీర్ గడిదేసి లక్ష్మీ ద్వారా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అప్పిశెట్టి కి వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. ఆస్పత్రికివెళ్ళి పెన్షన్ అంద జేయడంపట్ల వాలంటీర్ మేరీని సర్పంచ్ భాగ్యలక్ష్మి, పాటశాలవిద్యా కమిటీ మాజీ ఛైర్మన్ మరడాన లక్ష్మీ లుఅభినందించారు

## గిజబలో శివాలయం నిర్మాణం

**దాతలు తమవంతు సహకారం అందించాలని వినతి**



గరుగుబిల్లి, ఫిబ్రవరి2, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గిజబ గ్రామంలో శ్రీకాశీవిశ్వే శ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపడుతున్నారు. తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గిజబ గ్రామం ముంపునకు గురికావడంతో గ్రామం సమీపంలో పునరావసం కల్పించారు. ఈమేరకు గ్రామ%శీ% సమీపంలో నూతనంగా శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ముసు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తి కావస్తుండడంతో త్వరలోనే ప్రతిష్టా కార్యక్రమము నిర్వ హించనున్నామని గ్రామపంచా యతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి,ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,మాజీ సర్పంచ్ మరడాన కృష్ణమూర్తినాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మండల శంకర్రావులు తెలిపారు. ఆలయ ప్రతిష్టా కార్యక్రమ ముకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిం చాలని కమిటీ సభ్యులు కోరా రు

## గిరిజనుల సంస్కృతి జీవనశైలి ఎంతో ఉన్నతమైనది



దేవరాపల్లి, ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ : గిరిజనుల సంస్కృతి, జీవనశైలి ఎంతో ఉన్నతమైనదని తూర్పు కనుమల గిరిజన సాంస్కృతిక యాత్ర ప్రముఖ్ ఉబ్బేటి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం చింతలపూడి పంచాయతీ శివారు సమ్మెద గిరిజన గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వనవాసి కళ్యాణ ఆశ్రమం తరపునుండి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, భాష మొదలైన విషయాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు తమ తెగ సామూహిక ఆచారాలకు కట్టుబాట్లకు ప్రాముఖ్యతను ఇస్తారన్నారు. తూర్పు కనుమలలో గిరిజన సంస్కృతి ఎంతో వికసించి భారత సంస్కృతిని సుసంపన్నం చేసిందని చాటి చెప్పడం జరిగిందన్నారు. అడవిలో లభించే తల సంపద ఒక్క సొత్తు కాదని, అది అందరి ఉమ్మడి ఆస్తిగా భావించి గ్రామంలో అందరూ పండుకు చేసుకున్న తర్వాతే అడవికి వెళ్లి అటవీ ఫలసాయం సేకరించుకుంటారు.ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తి మేరకు గిరిజన సంస్కృతి రక్షణకు, హక్కుల పరిరక్షణకు మరింతగా కృషి చేసేలా ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వనవాసి కళ్యాణం ఆశ్రమం ప్రముఖ్ మహంత్, చింతలపూడి సర్పంచ్ దొమ్మంగి బోడెమ్మ, మాజీ ఎంపీటీసీ దొమ్మంగి సన్యాసమ్మ, సమర సతా సేవా ఫౌండేషన్ కోకన్వీనర్ గంగ్రెడ్డి రాము, దొమ్మంగి శ్రీను మాస్టర్, వార్డు మెంబర్లు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని దుకాణాలు, సంస్థలు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవాలి : ఉప కార్మిక కమిషనర్

విజయనగరంటౌన్ ఫిబ్రవరి 02:(మేజర్ న్యూస్):రాష్ట్ర దుకాణాలు, సంస్థల చట్టం -1988 ప్రకారం జిల్లాలో గల అన్ని దుకాణాలు, సంస్థలు తప్పనిసరి గా రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవలసి వుంటుందని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇప్పటి వరకు చేయించుకోని సంస్థల యజమానులు ఈ నెల 29వ(ఫిబ్రవరి)లోగా తమ సమీప మీ -సేవా కేంద్రంలో గాని, గ్రామ వార్డు సచివాలయంలో గాని తగిన రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించు కోవాలన్నారు. రుసుము చెల్లించి రశీదుతో పాటు ధృవీకరణ పత్రం పొందాలని సూచించారు. సంస్థలో కార్మికులు పని చేస్తున్నా లేకపోయినా రిజిస్ట్రేషన్ రెన్యువల్ తప్పనిసరిగా చేయాల్సి వుంటుందని పేర్కొన్నారు. ఆయా సర్టిఫికేట్ ను వారి సంస్థల్లో ప్రదర్శించవలసి వుంటుందన్నారు

## నక్కపల్లి తహశీల్దార్‌గా శ్రీధర్



నక్కపల్లి(మేజర్ న్యూస్): నక్కపల్లి నూతన తహశీల్దార్ గా ఎం.శ్రీధర్ భాధ్యతలు చేపట్టారు.నక్కపల్లి మండలం నుండి బదిలీపై శ్రీకాకుళం వెళ్లిన తహశీల్దార్ అంబేడ్కర్ నుండి ఆయన భాధ్యతలు స్వీకరించారు.శుక్రవారం కార్యాలయానికి వచ్చిన ఆయనకు డిప్యూటీ తహశీల్దార్ నీరజ పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.వారితో సీనియర్ అసిస్టెంట్ కన్నబాబు ఉన్నారు

### గజపతినగరంలో గ్రామ సచివాలయం

# మంచినీటి బోరు ప్రారంభం



**చోడవరం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మండలంలోని గజపతినగరం గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రభుత్వ విప్పు, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు( డివిఆర్), స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# జిపిడిపి నిధులు గ్రామ స్వరాజ్‌లో అప్లోడ్ చేయాలి

### పంచాయతీ కార్యదర్శులకు డిపిఓ దిశా నిర్దేశం



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక నిధులకు సంబంధించి వివరాలను గ్రామ స్వరాజ్ లో అప్లోడ్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎన్ ఎల్ వి శ్రీధర్ రాజా అన్నారు. పూసపాటిరేగ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. పంచాయతీ నిధులకు సంబంధించి వాటి విధి విధానాలపై పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రణాళికలను గ్రామ స్వరాజ్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని శర వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు డిపిఓ ఆదేశించారు. 15 వ ఆర్థిక సంఘం కు సంబంధించిన నిధులను పారదర్శకంగా గైడ్లైన్స్ ప్రకారం ఖర్చు చేయాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

# తహశీల్దార్‌గా ప్రవల్లిక బాధ్యతల స్వీకరణ



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఇక్కడ పని చేసిన తాసిల్దార్ ఇమంది భాస్కరరావుకు విశాఖపట్నం జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీకాకుళం జిల్లా టెక్కలి తహసీల్దారుగా పనిచేసిన ప్రవల్లిక బదిలీపై పూసపాటిరేగ తాసిల్ద్దార్ గా బాధ్యతలను చేపట్టారు. సహసర ఉద్యోగ సిబ్బంది సహకారంతో విధులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే తన కర్తవ్యం అని ఈ సంద ర్భంగా అన్నారు. ఎన్నికల ప్రక్రియలో కూడా అప్రమత్తంగా, శాంతియుత వాతావ రణంలో నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు.

# ఎట్టకేలకు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తొలగించిన మొక్కలు



**గొలుగొండ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ అయినా ఏఎల్ పురం ఎంపీ యూపీ పాఠశాలను ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌పార్మన్ చుట్టు అలుముకున్న మొక్కలను ఎట్టకేలకు తొలగించారు. వివిధ పత్రికల్లో కథనాలు రావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న మొక్కలను తొలగించారు. దీంతో ఇటువంటి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదాలు ఉండవని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కేజిబివి విద్యార్ధులకు ద్వితీయ స్థానం



**మాకవరపాలెం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీల్లో మాకవరపాలెం కేజీబివి విద్యార్థినీలు ద్వితీయ స్థానంలో గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.త్రివేణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 4న సాగర సంగ్రామ్

# దీక్ష విజయవంతం చేయండి

**చోడవరం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను సాధించుకునేందుకు ఈ నెల 4న వైజాగ్ జీవీఎంసీ ఎదురుగా చేయ తలపెట్టే సాగర సంగ్రామ్ దీక్షను విజయవంతం చేయాలని ఏపీ సీపీఎస్పీఏ జిల్లా ఆర్థిక కార్యదర్శి జి సింహాద్రి ప్పడు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టే ఈ దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 5న అనకాపల్లి జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా



**చోడవరం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** ఈ నెల 5వ తేదీన అనకాపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జీ వరలక్ష్మి శుక్రవారం తెలిపా రు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలు సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బుచ్చి రాజమ్మ, అప్పల నరసమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ సీతంపేట జయకృష్ణ ఆధ్వర్యంలో విన్నూత్న కార్యక్రమం

### ప్రజల్లోకి సూపర్ సిక్స్ పథకాలు



**సీతంపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** గిరిజన మనుగడే లక్ష్యంగా చేసుకుని ప్రతి గిరిజన అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెల్దాం అని గుడ్ మార్నింగ్ సీతంపేట కార్యక్రమం కి ప్రాణం పోసిన తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు సరిహద్దులూ గూడ, చీపురు గూడ, దోంద మామిడి గూడ వెళ్ళటం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం చేసిన ఈ నయవంచక పాలన నీ తరిమి కొట్టే దాకా ఈ గుడ్ మార్నింగ్ సీతంపేట కార్యక్రమం నిర్వహించి ప్రజలలో మరింత సూపర్ సిక్స్ పథకాలు చేరే విధంగా కృషి చెయ్యాలి అని నాయకులకు, కార్యకర్తలకు, జయకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియో జకవర్గం ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్,సవర కమ్యూనిటీ డెవలప్మెంట్ మెంబర్ సూర్యం, జనసేన సైనికులు సింహాద్రి, రాజేష్, సురి

# తెర్లాం ఎం.పి.డి.ఓ గా మధుసూదన రావు



**తెర్లాం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** తెర్లాం మండల అభివృధి అధికారి గా బి. మధు సూదన రావు శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన స్థానంలో పని చేసిన ఎస్. రామ కృష్ణ శ్రీ కాకులం జిల్లా కు బదిలీ పై వెళ్లారు. ఈ సంద ర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎం..పి.డి. ఓ మధుసూదన రావు మాట్లాడుతూ గత ఎంపీడీవో రామకృష్ణ కు ఏ విధంగా సహాయ సహకారాలు అందించరో అదేవిధంగా తనకు సహాయ సహకారాలు అందించాలని ఇటు అధికార సిబ్బందిని అటు ప్రజా ప్రతినిదులు లను కోరారు.

# గొలుగొండ తహశీల్దార్‌గా ప్రభాకరరాజు



**గొలుగొండ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండల తహశీల్దార్‌గా ప్రభాకరరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా డిటి ఆనందరావు, రెవెన్యూ ఉద్యోగులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# మాకవరపాలెం తహశీల్దార్‌గా మురళీ మోహన్ రావు బాధ్యతల స్వీకరణ



**మాకవరపాలెం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండల తహశీల్దార్‌గా బి.మురళీమోహన్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఇప్పటి వరకు ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన ప్రసాదరావు శ్రీకాకుళ జిల్లాకు బదిలీ అయ్యారు.

# జయకృష్ణ విజయమే మేమాంతా పనిచేస్తాం

### నేతలు స్పష్టీకరణ



**సీతంపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** సీతంపేట ఏజెన్సీ లో 53 పంచాయతీలు నిమ్మక జయకృష్ణ గారి వెంటే ఉన్నాం అంటున్న మండలం ముఖ్య నాయకులు ,కార్యకర్తలు ఇది జయకృష్ణ గారి బలగం. మా బలం ఎంతో ఉందో అన్నది రానున్న 2024 ఎన్నికల లో నిమ్మక జయకృష్ణ గారి విజయమే లక్ష్యం గా మేము ముందుకు వెళ్తున్నాం ముఖలింగం మాట్లాడుతూ జయకృష్ణ నీ ఈ సారి తప్పకుండా ఎమ్మెల్యే గా చేసుకుంటాం అని అలాగే యువ రక్తం తో మా బలగం ఎంతో మెరుగ్గా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నాం.సర్పంచ్ బిడ్డిక నేలయ్య మాట్లాడుతూ జయకృష్ణ వెంట 26 సర్పంచ్ లు ఉన్నారు వాళ్ళు అతి త్వరలో జయకృష్ణ గారి సంక్షం లో చెర బోతున్నారు అని స్పష్టం చేశారు మరి సెల్ అధ్యక్షుడు రత్నాల రంగ నాదం మాట్లాడుతూ దివంగత నేత నిమ్మక గోపాల్ రావు గారు తనయుడు నిమ్మక జయకృష్ణ గారి గెలుపే ధ్యేయం గా గిరిజన అభివృద్ధికి కృషి చేస్తున్న అయన వెంట మేము అని తరలి వచ్చిన యువత.. ప్రతి గిరిజన గ్రామ అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని మేం ముందుకు సాగుతున్నాం ఈ మధ్యకాలంలో సీతంపేటలో టీడీపీ ఆశావాహులు సంఖ్య పెరుగుతూ వస్తుంది ముఖ్యంగా అలాంటి వాళ్ళకి చెప్పేది ఏమిటి అంటే పార్టీ బలోపేతానికి మీరు కృషి చేయకపోయినా పర్వాలేదు కానీ పార్టీ గత రెండు పర్యాయాలు ఓటమిని చూసినా నేను మీ వెంటే ఉన్నాను అని మా వెన్ను తట్టి ముందుకు నడిపిస్తున్న మా యువనాయకుడు మా జయకృష్ణ అన్న రానున్న 2024 ఎన్నికలలో విజయం సాధించి తీరుతారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనియరు తోట ముఖలింగం, నియోజకవర్గం ఐటీడీపీ కోఆర్డినేటర్ ఇమరక పవన్,సర్పంచ్ నీలయ్యా,బి సి సెల్ రంగ నాదం,ఎస్ సి సెల్ అధ్యక్షుడు గంటా సుధ,ఎస్ టి సవర డెవలప్మెంట్ అధ్యక్షులు షోడంగి, మండ సూర్యం,మహాశక్తి మహిళలు, సీనియర్ నాయకులు, ప్రకాశం, కాంతారావు, మురళి, భూషణ్, క్లస్టర్ ఇంచర్జ్ లు చంద్రశేఖర్, సోను, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మూటక భారత్ రాజు, యూనిట్ఇంఛార్జిఉమ, విశ్వనాధం, నగేష్, మని బాబు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పలుగోనటం జరిగింది.

# మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్

### - సీతంపేట వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో ఎమ్మెల్యే కళావతి
### - ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీరాభిషేకం



**సీతంపేట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** దేశ రాజకీయాల్లో ఏ ఒక్క ముఖ్య మంత్రి చేయని విధంగా సుమారు 3 లక్షల కోట్ల సంక్షేమాన్ని ప్రజలకు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే కళావతి పేర్కొన్నారు. శుక్రవారం సీతంపేట లో ఐటీడీఏ క్రీడా ప్రాంగణం ఆవరణలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. సీతంపేట మండలానికి సంబంధించి వైయస్సార్ ఆసరా 4 వ విడతలో 925 స్వయం సహాయక సంఘాలలో గల 10,503 మంది సభ్యులకు 5.33 కోట్ల రూ..వారి ఖాతాలలో జమ చెయ్యడం జరిగింది.. ఈ నాలుగు విడతలు కలిపి సీతంపేట మండలంకు 21.32 కోట్ల రూపాయలు మహిళా అక్క చెల్లమ్మల ఖాతాలలో జమ చెయ్యడం జరిగిందని శాసన సభ్యులు వారు పేర్కొన్నారు.. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి మహిళా పక్షపాతి అని స్పష్టం చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల్లో 90 శాతం పథకాలు మహిళలకు సంబంధించినవేనని తెలిపారు. అక్కచెల్లెమ్మలను గత ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు మోసం చేస్తే.. సీఎం వైఎస్ జగన్ వారిని అన్ని విధాలుగా అక్కున చేర్చుకున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో నిలదొక్కుకోవటంతో పాటు, ఆర్థిక స్వావలంబన దిశగా వారిని ముందుకు తీసుకుని వెళ్లారన్నారు. అమ్మ ఒడి, పేదలందరికి ఇళ్లు, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపునేస్తం వంటి మరెన్నో పథకాలను ప్రజలకు చేరువ చేయటంతో పాటు, విద్య, వైద్యాన్ని ప్రతి గడపకు చేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందుకు అక్కచెల్లెమ్మలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోశాసనసభ్యులు కళావతి తో పాటు, సీతంపేట మండల ఎంపీపీ బి ఆదినారాయణ, ఎంపిడి ఓ గీతాంజలి, వైస్ ఎంపీపీ లుసరస్వతి జడ్పీటీసీ లక్ష్మి,జేసీయస్ కో - ఆర్డినేటర్ ఎస్ లక్ష్మి,, ఏ ఎం సి చైర్మన్ మోహన్ రావు, వెలుగు ఏ పిడి వెంకటరమణ,సీతంపేట మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయం కన్వినర్లు, వైఎస్సార్సీపీ పార్టీ నాయుకులు మరియు కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రభుత్వ అధికారులు, డ్వాక్రా సంఘ మహిళా లబ్దిదారులు, సీతంపేట మండల ప్రజలు పాల్గొన్నారు.తొలత జరిగిన సంస్కృతి కార్యక్రమాలు అహుతలను అలరించాయి. వారితో పాటు ఎమ్మెల్యే కళావతి పాల్గొన్నారు.

# తెర్లాం తహశీల్దార్‌గా చక్రవర్తి బాధ్యతల స్వీకరణ



**తెర్లాం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** తెర్లాం మండల తహశీల్దార్ గా ఎస్. దిలీప్ చక్రవర్తి శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన స్థానంలో పని చేసిన తహశీల్దార్ రత్న కుమార్ బదిలీపై విశాఖ పట్నం జిల్లా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయననుర్ రెవెన్యూ అధికారులు సిబ్బంది వీఆర్వో వీఆర్ఏ లు తహశీల్దార్‌కు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో విఆర్వో సంఘ అధ్యక్షుడు సువ్వాడ నరసున్నాయుడు తహసిల్దార్ కు సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ గాడి భాస్కరరావు మండల సర్వేయర్ వెంకటరమణ రెవెన్యూ వీఆర్వో వీఆర్ఏ పాల్గొన్నారు.

# నూతన ఎం.పి.డి. ఓను కలిసిన సర్వే సంఘం



**తెర్లాం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** తెర్లాం ఎం.పి.డి. ఓ.గా మధు సూధన రావు బాధ్యత లు స్వీకరించిన సందర్భంగా సచివాలయం మండల సర్వే సంఘ సభ్యులు సాదరంగా ఆహ్వానించి శుభా భి వంద న ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల పరిషత్ సూపరింటెండెంట్ డి.వి. అప్పారావు మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులు రెండవ వృత్తిగా టోపీలు కళ్లద్దాలు



[illegible] వెళ్లి చేపలను పట్టి అమ్ముతుంటారు ఇది వాళ్ల ప్రథమ వృత్తిగా అందరం అంగీకరిస్తాం కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో సముద్రం కూడా కొలుషితం కావడంతో మత్స్యకారులు సముద్ర వేటకి వెళ్లినప్పటికీ అనుకున్నంత మచ్చ సంపద రాకపోవడంతో వలస బాట పడుతున్నారు మరి కొంతమంది శ్రీకాకుళం నుంచి హైదరాబాదు వెళ్లే వరకు రోడ్డు పక్కన టోపీలు కళ్లద్దాలు మత్స్యకారులు అమ్ముతుంటారు ఎక్కువగా వాహనాలు రాకపోకలు జరగడంతో వారికి వ్యాపారం జరుగుతుంటుంది లావేరు మండలం బుడుమూరు జాతీయ రహదారిపై రాయితీ లక్ష్మణరావు కళ్ళద్దాల షాపు పెట్టి తన కుటుంబాన్ని పోషించుతున్నాడు దీనివల్ల నెలకి సుమారుగా పెట్టుబడులు పోగ 10000 రూపాయలు ఆదాయం వస్తుందని మత్స్యకారులు తెలిపారు దీనివలన కుటుంబం ఖర్చులకి సరిపడం లేదని తెలిపారు అదేవిధంగా మా వృత్తి చేపల వేటలో చేపలు పట్టి మార్కెట్ చేపడితే నెలకి అన్ని ఖర్చులు పోగా సుమారుగా 20000 రూపాయలువస్తుందని తెలిపారు ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం మత్స్యకారులకి ఆర్థికంగానే అభివృద్ధి గాని సంక్షేమ గాని ఎటువంటి పథకాలు ఇవ్వకుండా మా కులవృత్తిని అన్యాయం చేయడంతో మత్స్యకారులంతా రోడ్డు ఎక్కవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ధరఖాస్తులకు ఆహ్వానం మార్పు జ్యోతి




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మార్పు జ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె పత్రికా సమావేశం నిర్వహించారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ-70, ఎస్టీ-5, బీసీ-4, ఓసీ-1, ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి బైపిసి-40, ఎంపీసీ-40 సీట్లు భర్తీ చేయనున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 23 నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.మూడు,నాలుగు తరగతులను గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి, వార్షిక ఆదాయం లక్ష లోపు ఉండి,సొంత జిల్లా వారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్లో ప్రవేశాలకు ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ నాటికి 17 సంవత్సరాలు దాటని విద్యార్థులు అర్హులన్నారు. కళాశాలలో విశాలమైన గ్రౌండ్, చక్కటి వాతావరణం ఉన్నాయని తెలిపారు. పేరెంట్స్ కోసం వెయిటింగ్ హాల్, విద్యార్థుల కోసం లైబ్రరీ, ప్రకృతి వాతావరణంలో చదువు వల్ల పిల్లలు మానసిక ఉత్సాహం కలిగి బాగా చదువుతారని ఆమె వివరించారు.

# జలుమూరు న్యూ సబ్ ఇన్స్పెక్టర్గా మధుసూదనరావు



**జలుమూరు, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** జలుమూరు మండల సబ్ ఇన్స్పెక్టర్గా కె. మధుసూదనరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అందరి సహాయ సహకారాలతో నేర నియంత్రణకు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. నేర నియంత్రణలోను ఎలక్షన్ సర్వే కార్యక్రమలు ఎక్కువగా వత్తుడులు ఉంటవికానుక ఎలాంటి అవంచాని య్యాసం ఘటనలు జరగకుండా సహకరిస్తారని జలుమూరు మండల ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.